VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

# విశాలాంధ్ర

7057/07

సంపుటి 27 సంచిక 22 | విజయవాడ 25—5—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

| | మండలద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| నెల చందా | 9_20 | 9_80 |
| మూడు నెలలు | 27_60 | 29_40 |
| ఆరు నెలలు | 55_20 | 58_80 |
| సంవత్సరం | 110_40 | 117_60 |

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత్.
డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు,17

# కాశ్మీర్ ప్రత్యేకతను ధ్వంసం చేసేందుకు జనతా, కాంగ్రెస్‌పార్టీల ప్రయత్నాలు

## మాజీముఖ్యమంత్రి శ్రీ షేక్‌అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్ మే 24

కాశ్మీర్ ప్రత్యేకతను ధ్వంసం చేయాలని జనతాపార్టీ, కాంగ్రెసు పార్టీ యోచిస్తున్నాయని మాజీ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా విదార్శించారు.

అందువల్ల రాష్ట్ర ప్రత్యేకతను కాపాడగలిగే ఏకైక పార్టీ అయిన తమ నేషనల్ కాన్ఫరెన్సునే తిరిగి ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎంపిక చేసిన అభ్యర్థుల ప్రచార స్వీకారం సందర్భంగా జరిగిన పెద్ద బహిరంగసభలో షేక్ అబ్దుల్లా ప్రసంగించారు.

రానున్న ఎన్నికలు మామూలు ఎన్నికలు కావని, రాష్ట్ర ప్రత్యేకతను ప్రజలు కాపాడుకుంటారా? లేదా? అనేది యీరాడున్న సమస్య అని చెప్పారు.

కాశ్మీర్ భారతదేశంలో భాగమే కాశ్మీరీయులు భారతీయులే. అయితే గౌరవం, ప్రతిష్ఠతో భారతదేశంలో వారు వుండాలనుకుంటున్నారు. అలాంటి గౌరవం ఇవ్వకుండా ఉక్కుగుండెవే హామీ యివ్వకపోతే వేరు కుదుర్చుకున్న కాశ్మీర్ ఒప్పందం ప్రకారం 1953 ఆగస్టు తర్వాత రాష్ట్రానికి విస్తృతం చేసిన కేంద్ర చట్టాలను పరిధిలో అధికారం నూరిన శాసనసభకు వుంటుందని తెలిపారు. 1953 ఆగస్టులో క్వాజీర్ ప్రధాన మంత్రి పదవి నుండి అబ్దుల్లాను తొలగించటం జరిగింది.

భారతదేశంలో పూర్తిగా విలీనమైతే ఉనికికే ప్రమాదమేర్పడుతుందని కాశ్మీర్ ముస్లింలు భయపడుతున్నారని. అందుకే తమ ప్రత్యేకతను కాపాడుకోవాలనే ఆసక్తితో వున్నారని చెప్పారు.

76 స్థానాలున్న శాసనసభకు పోటీ చేసే 73 మంది అభ్యర్థుల పేర్లను యీ సందర్భంగా అబ్దుల్లా ప్రకటించారు. లడక్, జమ్మూ నుండి గల మరో మూడు స్థానాలకు అభ్యర్థులను ఒకటి రెండు రోజులలో ప్రకటించడం జరుగుతుంది.

నేషనల్ కాన్ఫరెన్సు తరపున పోటీచేసే అభ్యర్థులలో అబ్దుల్లా మాజీ రెవిన్యూ మంత్రి మిర్జాఅఫ్జల్ బేగ్ తదితరులున్నారు. నేషనల్ కాన్ఫరెన్సులో చేరిన ముగ్గురు మాజీ కాంగ్రెసు శాసన సభ్యులకు కూడా టిక్కెట్లను యిచ్చారు.

## తిరిగి రహస్య ప్రాంతాలకు వెళ్ళిన మిజో డిటెన్యూలు

ఐజాల్, మే 24

బెయిల్‌పై విడుదల చేయబడ్డ వేర్పాటువాద మిజో నేషనల్ ఫ్రంట్‌కు చెందిన డిటెన్యూలలో దాదాపు 30 శాతం మంది రహస్య స్థావరాలకు వెళ్ళిపోయారు.

ఈ సంవత్సరం జనవరి—మే 22 మధ్య బెయిల్‌పై విడుదలైన 192 మంది డిటెన్యూలలో 115 మంది రహస్య ప్రదేశాలకు వెళ్ళిపోయినట్లు యిక్కడికి అందిన అధికార సమాచారం తెలుపుతున్నది.

మిజోరాం అంతటా వివిధ ప్రాంతాల విద్యార్థులకు నిరసనగా మిజో నేషనల్ ఫ్రంట్ ఆర్మీ కమాండ్" 17 మంది "యువ సైనిక అధికారుల"ను "కెప్టెన్" స్థాయికి ప్రమోట్ చేసింది.

ముఖ్య పట్టణమైన ఐజాల్‌లో ప్రంట్ నియమించిన కిప్టెన్ నాయకత్వాన అలాంటి ప్రత్యేక దళం ఒకటి వుంది.

అక్రమంగా వస్త్రాలు సరుకులు చేయడం రహస్య కార్యకలాపాలు నిర్వహణకు కొత్తగా నియామకాలు ముమ్మరం చేయబడ్డాయని యిక్కడికి అందిన అధికార వార్తలు తెలుపుతున్నాయి.

ఈ కల్లోలిత ప్రాంతంలో వచ్చే సెప్టెంబరు వరకు కేంద్రం పంపిందనలు పొడిగించిన విషయం పాఠకులకు తెలిసిందే. అదే సమయంలో గత డిసెంబరునుండి అన్ని భద్రతా కార్యకలాపాలను కూడా సస్పెండ్ చేసింది.

# ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే రీతిలో బ్యాంకింగ్ విధానాల పునర్వ్యవస్థీకరణ

## ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగుల మహాసభలో అధ్యక్షులు శ్రీ రాజబహదూర్‌గౌడ్ సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 24

ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే రీతిలో బ్యాంకింగ్ విధానాలను సమూలంగా పునర్వ్యవస్థీకరించవలసిన ఆవశ్యకతను ఎ.పి.టి.యు.సి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ నేడు వక్కాణించారు.

కర్నూలులో ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 15 వ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

నిర్బంధ డిపాజిట్ పథకాన్ని ఉపసంహరించి "దివ్యోల్బణం" పేరుతో పొదుపు చేసిన మొత్తాన్ని ప్రావిడెంట్ ఫండ్‌భాగాలు బదిలీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఆయన నిశితంగా విమర్శించారు.

దివ్యోల్బణానికి ఉత్పత్తిదారులకు రావలసిన మొత్తాలను చెల్లించడం కారణం కాదు. వరిపాలనలో దురాశ అవినీతివల్ల నిరర్థకమైన వ్యయం పెరుగుదల. ప్రభుత్వ ఆదాయాలలో లోటు ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ద్రవ్యాన్ని సమర్థవంతమైన ఉత్పత్తిరంగానికి గాక జట్టా వ్యాపారం, కృత్రిమ కొరత సృష్టించడానికి మళ్ళించడం ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది అని డాక్టర్ గౌడ్ చెప్పారు.

రాష్ట్రంలోని వివిధ బ్యాంకింగు సంస్థలలో వున్న 85 యూనిట్లలో నలిపేసే 20

(మిగతా 5 వ పేజీలో)

## ఒరిస్సా జనతా అభ్యర్థులలో బి. యల్. డి. కి ఆధిపత్యం

భువనేశ్వర్, మే 24

ఒరిస్సా శాసనసభకు పోటీ చేస్తున్న జనతాపార్టీ అభ్యర్థుల జాబితాలో మాజీ బి. ఎల్. డి. ఆధిపత్యం ఎక్కువగా కనిపిస్తోంది. మొత్తం 147 నియోజక వర్గాలలో 124 స్థానాలను బి. ఎల్. డి. కి కేటాయించారు.

అయితే కోటాపద్ధతి మేరకుగాక కేంద్ర జనతా ఎన్నికల కమిటీ యిచ్చిన మార్గదర్శక సూత్రాల ఆధారంగానే జనతా టిక్కెట్లు యిచ్చినట్లు ఒరిస్సా జనతాపార్టీ అధ్యక్షులు, మాజీ బి. ఎల్. డి. నాయకుడు శ్రీ బిజూపట్నాయక్ చెప్పుకున్నారు.

రద్దయిన సభలో రెండు స్థానాలున్న ప్రజాస్వామ్య కాంగ్రెసుకు ఏడు నియోజకవర్గాలు. ఎన్నడూశాసనసభలో స్థానం పొందని జనసంఘ్‌కు ఏడు కేటాయించారు. సిండికేట్‌కు మాత్రం రద్దయిన సభలోవున్న ఒక స్థానాన్ని తిరిగి కేటాయించారు.

జనతాపార్టీజాబితాలో 29 మందిమాత్రం రద్దయిన సభ సభ్యులున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం జనతాలో జేరిన 26 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్లకు టికెట్ ఇవ్వలేదు. ఇందులో 12 మంది ఇండిపెండెంట్లుగా పార్టీ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నారు.

మూడుపీఠాల కేటాయింపలవిషయమార్క్సిస్టు పార్టీ ఎన్నికల ఒప్పందాన్ని ఏకపక్షంగా వుల్లంఘించిందని అందువల్ల ఈ మూడు స్థానాలలో పనిచేసేటట్లేసేన జనతాపార్టీ వారిని పార్టీ అధికార అభ్యర్థులుగా ప్రకటించడం జరుగుతుందన్నారు.

### పోటీఅభ్యర్థులకు హెడ్గెవిజ్ఞప్తి

జనతాపార్టీ టికెట్లు అందనివారు నామినేషన్లు ఉపసంహరించుకొనకుండా వున్నట్లయితే పోటీనుండి రిటైరై కాదాల్సిందిగా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీఆర్. పి. హెడ్గె విన్న విజ్ఞప్తి చేశారు.

సాధ్యమైనంతవరకు జనతా అభ్యర్థులకు కాంగ్రెసు అభ్యర్థులకు ముఖాముఖి పోటీ జరిగేలా చూసేందుకు జనతా అధికార అభ్యర్థులు విజయానికి ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేసిన వారందరు పోటీనుండి విరమించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

### హిమాచల ప్రదేశ్‌లో 330 మంది పోటీ

హిమాచల ప్రదేశ్‌లో 68 శాసనసభ స్థానాలకు ఈసారి 330 మంది పోటీ చేస్తున్నారు. 1972 ఎన్నికలలో 297 మంది మాత్రమే పోటీ చేశారు.

జనతాపార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తోంది. కాంగ్రెసు 57 స్థానాలలో పోటీ చేస్తోంది. కమ్యూనిస్టుపార్టీ 8 మంది అభ్యర్థులను, మార్క్సిస్టుపార్టీ ముగ్గురు అభ్యర్థులను, ఆర్. పి ఐ ఇద్దరు అభ్యర్థులనుపోటీ పెట్టాయి 192మందిఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు.

## దొంగతనం నెపంతో గిరిజనుని దారుణ హత్య

### బూర్గంపహాడ్ తాలూకా మొందికుంట గ్రామంలో భూ స్వాములకి రాతకచర్య

(విశాలాంధ్ర విలేకరి)

కొత్తగూడెం, మే 24

కొమ్మంజిల్లా, బూర్గంపహాడ్ తాలూకా వెల్లిపాక గ్రామ పంచాయితీ ఉపసర్పంచు తుక్కాని పిచ్చిరెడ్డి కిరాతకుడు మొందికుంట (గ్రామం) యింటిలో ఈ నెల 14 వ తేదీ రాత్రి దొంగతనానికి ఏవో దొంగిలించారనే నెపంతో స్థానిక గిరిజనుడు కోయ) శ్రీ బిజ్జాసుమ్మయ్యను వి దిస్తుండగా పక్కనే వుంచి పిచ్చిరెడ్డి అతనికుమారులు పిద్యారెడ్డి కృష్ణారెడ్డి రాంరెడ్డి మరియు కాపరి వాడి వెంకయ్యలు కలిసి పిచ్చిరెడ్డియింటికి తీసుకెళ్ళి యింటి ముందు వందిరికి వ్రేలాడదీసి దొంగతనం అంగీకరించమని విపరీతంగా కొట్టారు. దెబ్బలవల్ల వడిన గాయాలతో కారం చల్లటం చిత్ర హింసలు పెట్టగా వెరిచంగా ఇరవ మరో యిద్దరి పేర్లు చెప్పగానే వారంతా వెళ్ళారు. కొమరం సర్కింహం, శ్రీ పోయం వీరయ్య అనే గిరిజనులను తీసుకొని వచ్చి వారిని కూడా వందిరితో కాళ్ళతో బందించి ముగ్గురినీ విపరీతంగా కొట్టారు. దెబ్బలవల్ల

మిగతా 4 వ పేజీలో

## గన్‌పౌండ్రీవద్ద కారు ప్రమాదంలో నల్గురి మృతి

హైదరాబాద్, మే 24

ఇక్కడి గన్‌పౌండ్రీ పరిసరంలో నేటి పొయాంత్రం ఒక కారును వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడంవల్ల కారులోని నలుగురు మరణించారు.

మత్తుపానీయాలుగల డ్రైవరు, కారును అదిగమించివెళ్ళేందుకు ప్రయత్నించినప్పుడు ఈ ప్రమాదం జరిగింది కారులోని ఒక స్త్రీ, యిద్దరు బాలికలు, డ్రైవరు మరణించారు. స్త్రీ అక్కడే కక్కడే మరణించగా, యిద్దరు బాలికలు డ్రైవరు ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మరణించారు.

## వరంగల్‌లో సైకిల్ ర్యాలీ

వరంగల్, మే 24

నక్సలైట్లను, ఇతర రాజకీయ ఖైదీలను తక్షణమే విడుదలచేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన నేడు యిక్కడ సైకిల్ ర్యాలీ జరిగింది.

నక్సలైట్లపై కేసులను ఉపసంహరించాలని, పోలీసులతో జరిగినట్లు చెప్పబడుతున్న సంఘర్షణలపై విస్తృతిక న్యాయ విచారణ జరిపించాలని, ప్లే కార్డులు ధరించిన యువకులు పట్టణ వీధులన్నిటిలో పూరేగింపు జరిపారు.

ప్రదర్శనకు శ్రీయుతులు రామనరసింహారావు ఐద్దు చౌహాన్, నిహెచ్. రవీందర్, పి. సాయ్యా, ఖాదర్, ఎస్కోబు తదితరులు నాయకత్వం వహించారు.

ప్రదర్శకులు పై డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని జిల్లా కలెక్టరుకు సమర్పించారు.

అనంతరం ప్రదర్శకుల సమక్షంలో శ్రీ రామనరసింహారావు, ఐద్దు చౌహాన్ తదితరులు ప్రసంగించారు.

## నక్సలైట్లవిడుదలకుషరతులు విధిస్తున్న జనతా ప్రభుత్వం

### ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం విమర్శ

హైదరాబాద్, మే 24

మితవాద పార్టీల కార్యకర్తలను జైళ్ళనుండి విడుదల చేసేటప్పుడు లేక వారిపై క్రిమినల్ కేసులు ఉపసంహరించే సమయం ఎటువంటి షరతులు పెట్టని జనతా పార్టీ ప్రభుత్వం హింసవల్ల విశ్వాసం లేదని, హింసాయుత కార్యకలాపాలకు తలపడనని హామీని నక్సలైట్లు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం పట్టుపట్టడాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం విమర్శించింది.

జరోడా డైనమైట్ కేసువంటి క్రిమినల్ నేరాలకు సంబంధించిన కేసులున్న జనతా పార్టీ భాగస్వామ్య పార్టీలకు చెందిన రాజకీయ ఖైదీలను విడుదల చేయడం జరిగింది.

నక్సలైట్ ఖైదీల విడుదలకు సంబంధించి కేంద్రంలోవున్న జనతాపార్టీ ప్రభుత్వ వైఖరి దాటా వింతగా వున్నది. రాజకీయ ఖైదీ అందరినీ విడుదల చేస్తామని లోక్‌సభ ఎన్నికలప్పుడు జనతాపార్టీ హామీ ఇచ్చింది. నక్సలైట్లు మినహా యితర రాజకీయ ఖైదీ అందరినీ విడుదల చేయటం జరిగింది.

రాజకీయ ఖైదీల విడుదల సమస్యపై జనతా ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలను అవలంబిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది.

కేవలం నక్సలైట్ల ఖైదీలకు సంబంధించి, మాత్రమే అవమానకరమైన షరతులను అంగీకరించాలని జనతా ప్రభుత్వం పట్టుబట్టడాన్ని అర్థం చేసుకోలేకపోతున్నామని కార్యదర్శివర్గం పేర్కొంది.

ఎటువంటి ముందు షరతులు, అవమానకర హామీలు యివ్వాలని కోరకుండా నక్సలైట్ ఖైదీలందరినీ విడుదల చేయాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక క్షమాదానం ప్రకటించి, నక్సలైట్ ఖైదీలపై పెండింగులోవున్న కేసులను ఉపసంహరించాలని శిక్ష కాలానికి రెమిషన్ యిచ్చి యీ సమస్యపై ఎటువంటి ఆర్డినెంసులు పెట్టకుండా ప్రతి ఒక్కరిని విడుదల చేయాలని కార్యదర్శివర్గం తీర్మానం కోరింది.

కనీసం యీ అంశం క్షణంలో నయినా నక్సలైట్ ఖైదీలందరి విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని తమకుంపెత్తుదుస్సాహసికత్వగదలనంతాను నిరోధించుకోవడంలో నక్సలైట్లు పొసుకాడరనే అభిప్రాయాన్ని కార్యదర్శి వర్గం వ్యక్తం చేసింది.

## రాజకీయ ఖైదీల విడుదలకై విజ్ఞప్తి

### కొత్తగూడెం యువజన విద్యార్థి సమాఖ్యలచే

కొత్తగూడెం, మే 24

రాష్ట్ర యువజన, విద్యార్థి సమాఖ్యల పిలుపు మేరకు, నక్సలైట్లకు పరిధారణ జరపకుండా జైలులో నిర్బంధించబడిన రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని పట్టణ యువజన విద్యార్థిసమాఖ్యలు నిన్న ఇక్కడ సబ్ కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించాయి.

ఈ సందర్భంగా ప్రతినిధివర్గానికి పార్టీ కార్యదర్శి శ్రీ అళ్ళగుడ్డు ప్రసాద్‌రావు నాయకత్వం వహించారు. ప్రతినిధివర్గంలో యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ షేక్ ఇమాం, సర్కులు యూనియన్ నాయకులు శ్రీ విశ్వనందరావు, యువజన, విద్యార్థి నాయకులు శ్రీయుతులు కె. వీరాస్వామి, షేక్ మహబూబ్‌అలీ, బి. రాజయ్య, ముస్నీలాల్, ఎ. రాజయ్య తదితరులున్నారు.

మెమొరాండంలోకి విషయాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తానని సబ్ కలెక్టర్ హామీ యిచ్చారు.

## బస్సుప్రమాదంలో ఒకరు మృతి

హైదరాబాద్, మే 24

నిన్న ఉదయం మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక బస్సు సమీపంలో మంత్రాలయం నుండి హైదరాబాద్‌కు వెళుతున్నఒకటూరిస్టు బస్సు రోడ్డు పక్కన గుంటలో పడిపోయిన పరిణామంగా ఒకరు మరణించారు. మరో 13 మందికి గాయాలు తగిలినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెలుపుతోంది.

గాయపడిన వారిలో 8 మందికి స్వల్ప గాయాలు తగిలినందున వారిని అస్పత్రిలో చేర్చుకోవడం జరగలేదు. మరో 5 గురుని మహబూబ్‌నగర్ అస్పత్రిలో చేర్చడం జరిగింది.

## అసిపాబాద్ సమీపంలో లారి ప్రమాదం

### 6 సంవత్సరాల బాలికకు ప్రమాదకర గాయాలు

అసిపాబాద్, మే 24

అదిలాబాద్‌జిల్లా అసిపాబాద్ పట్టణానికి 10 మైళ్ళ దూరంలో నిన్న ఉదయం జరిగిన ఒక లారీ ప్రమాదంలో ఆరు సంవత్సరాల బాలిక నిర్మలకు ప్రమాదకర గాయాలు తగిలాయి. రెండు కాళ్ళు విరిగి పోయాయి.

బాలికను అసిపాబాద్ ప్రభుత్వ అస్పత్రిలో చేర్చారు. ఈ ప్రమాదంపై విచారణ జరిపించి నష్టపరిహారం చెల్లించాలని తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. [వి. వి]

## పిడుగు పడి ఏడుగురి మృతి

నవాబ్‌పేట్, మే 24

చూర్లు రైల్వేలో శంకర్‌పూర్ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని కపాసియా గ్రామం వద్ద పిడుగుపడి ఏడుగురు వ్యక్తులు మరణించారు.

ఇక్కడకు అవస్థంగా అందిన సమాచారం ప్రకారం ఉరుములు, మెరుపులతో పెద్ద వర్షం కురుస్తుండగా కొంత మంది రైతులు మామిడి చెట్టు క్రింద తలదాచుకున్నారు. వారు తలదాచుకుంటున్న మామిడి చెట్టుపైన పిడుగుపడి అక్కడికక్కడే ఆరుగురు మరణించారు. మరొకరు అస్పత్రికి తీసుకు వెళుతుండగా మరణించారు.

## ఉష్ణోగ్రత

విజయవాడ మే 24

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక పగటి ఉష్ణోగ్రత 108 ఫారిన్‌హీట్ డిగ్రీలు.

## యు.పి.లో 425 స్థానాలకు 2,994 మంది పోటీ

లక్నో, మే 24

425 స్థానాలున్న ఉత్తరప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో మొత్తం 2994 మంది పోటీ చేస్తున్నట్లు, ఉపసంహరణలు పూర్తయిన అనంతరం రూపొందిన తుది జాబితా స్పష్టం చేస్తోంది.

జనతా పార్టీ 422 మంది అభ్యర్థులను, కాంగ్రెసు, కమ్యూనిస్టు సంయుక్తన 423 మంది అభ్యర్థులను పోటీ పెట్టింది. మార్క్సిస్టు పార్టీ 35 స్థానాల్లో పోటీ చేస్తోంది కాగా, 2114 మంది ఇండిపెండెంట్లు, ప్రాంతీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు రంగంలో వున్నారు.

ఈసారి రికార్డు సంఖ్యలో 6933 మంది నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ ఎన్నికల రంగంనుండి పెద్ద సంఖ్యలో 3939 మంది అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో రంగంలో 2994 మంది అభ్యర్థులు మిగిలారు.

## బస్సుప్రమాదం

హైదరాబాద్, మే 24

నిన్న ఉదయం మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక బస్సు సమీపంలో మంత్రాలయం నుండి హైదరాబాద్‌కు వెళుతున్నఒకటూరిస్టు బస్సు రోడ్డు పక్కన గుంటలో పడిపోయిన పరిణామంగా ఒకరు మరణించారు. మరో 13 మందికి గాయాలు తగిలినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెలుపుతోంది.

గాయపడిన వారిలో 8 మందికి స్వల్ప గాయాలు తగిలినందున వారిని అస్పత్రిలో చేర్చుకోవడం జరగలేదు. మరో 5 గురుని మహబూబ్‌నగర్ అస్పత్రిలో చేర్చడం జరిగింది.

# మరో రెండువారాలపాటు కేంద్ర మంత్రివర్గం విస్తరణ వాయిదా

న్యూఢిల్లీ, మే 24

వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా కేంద్రమంత్రివర్గ విస్తరణను మరో రెండు వారాలపాటు ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ వాయిదా వేయదలచినట్లు తెలియచేస్తోంది.

ఒక దశలో స్టేట్ డిప్యూటీ మంత్రులుగా చేర్చుకునేందుకు శ్రీ మొరార్జీ దాదాపు 20 పేర్లను ఎన్నిక చేశారు.

అగ్రస్థాయి నాయకులేకాక రెండవ శ్రేణి నాయకులకూడా ఎన్నికలో ముమ్మరంగా ప్రచారం చేయవలసి వున్నందున విస్తరణను శ్రీ మొరార్జీ వాయిదా వేసుకున్నారు.

ప్రస్తుతం 19 మంది క్యాబినెట్ మంత్రులున్నారు.

## ఇండోర్‌లో పాప్‌లోస్కీ

ఇండోర్, మే 24

సోవియట్ డిప్యూటీ రక్షణ మంత్రి జనరల్ ఐ. జి పాప్‌లోస్కీ ఐ. ఎ. ఎఫ్. విమానంలో నేడు యిక్కడికి వచ్చారు.

పత్నీ సమేతంగా వచ్చిన పాప్‌లోస్కీకి సోవియట్ సైనిక కాలేజీ అధికారులు విమానాశ్రయంలో హృదయపూర్వక స్వాగతం చెప్పారు.

ఈ సాయంత్రం కాలేజీలో హోళ్కర్ కాలేజీని సందర్శించేందుకు వెళ్ళారు.

## బుచ్చిరెడ్డిపాలెంలో అగ్నిప్రమాదం

నెల్లూరు, మే 24

ఇక్కడకు 18 కిలోమీటర్ల సమీపంలోగల బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో సుమారు 33 పేలల విలువగల నూలు కండెలు, యితర వస్తువులు దగ్ధమై పోయాయి

అగ్ని ప్రమాదం వార్త అందినవెంటనే స్థానిక అగ్ని మాపక దళాధికారి, అతని సిబ్బంది ఆ గ్రామానికి వెళ్ళి మంటలను ఆర్పివేశారు.

## బంగారు బొమ్మలు — శస్త్ర పరీక్ష నం-3



విశాలాంధ్ర

1977 మే 25 బుధవారం

# ఉర్స్ వింతధోరణి

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ ఆయన మంత్రివర్గ సహచరులు కొందరిపై ప్రతిపక్ష శాసన సభ్యులు కేంద్రానికి సమర్పించిన ఆరోపణలకు సంబంధించిన వ్యవహారం చిలికి చిలికి యిప్పటికి రాజ్యాంగ సమస్య రూపం తీసుకొంది. ఉర్స్‌పై చేయబడిన ఆరోపణలకు సంబంధించి అర్హతానర్హతల ప్రసక్తి ఎలావున్నా వీటిదర్యాప్తువిషయంలో కేంద్రంలోని జనతా ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఘర్షణలకు దారితీసేదిగా వుందనేది నిస్సందేహం. ఈ సమస్య కేవలం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేసే అధికారం వుందా, లేదా అన్న రాజ్యాంగ విషయానికే పరిమితం అయి లేదు. కేంద్రంలో, రాష్ట్రాల్లో విభిన్న రాజకీయ పక్షాలు అధికారంలో వున్నపుడు వాటి పరస్పర సంబంధాలు, పరిపాలనా క్రమంపై వాటి ప్రభావం వగైరా విస్తృత రాజ్యాంగ సూత్రాలు, సాంప్రదాయం, ఆచరణ మొదలైన సమస్యలు ఉత్పన్నమవడం అసహజం కాదు.

దర్యాప్తు కమిషన్‌ల చట్టం మేరకు విచారణ సంఘాల నియామకం అన్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెంటికీ సమానంగా వున్న అధికారమే అయినా ఆరోపణల స్వభావాన్ని, అవి ఎవరిపైనైతే చేయబడ్డాయో ఆయా వ్యక్తుల హోదాలను బట్టి ఈ అధికారం వినియోగానికి సంబంధించిన యోగ్యతా యోగ్యతల పరిశీలన వుంటుంది. రాజ్యాంగంలో నిర్దిష్టంగా ఈ అంశంపై యిదమిద్ధమని చెప్పకపోయినా రాష్ట్ర మంత్రివర్గాలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి గతంలో కొన్ని సాంప్రదాయాలు పాటించడం జరుగుతోంది. తన మంత్రివర్గ సభ్యులపై వచ్చిన అభియోగాలను ముఖ్యమంత్రి పరిశీలించి ప్రాథమిక సాక్ష్యాధారాలున్నట్లు వెల్లడైతే దర్యాప్తు జరిపించవచ్చు. అయితే ఆరోపణలకు గురైనది ముఖ్యమంత్రే అయినపుడు దానిని తనకు తానే పరిశీలించడం ఏ విధంగా చూచినా సమర్థనీయం కాదు. ఇలాంటి సందర్భాల్లో వచ్చిన ఆరోపణలను ప్రధాన మంత్రి పరిశీలించి అవసరమనుకుంటే దర్యాప్తుకై ఆదేశాలు జారీ చేయవచ్చు ఈ మేరకు ముఖ్యమంత్రులు స్వయంగా అంగీకరించిన సాంప్రదాయం వుంది. ఈ అవకాశాన్ని గతంలో కేంద్ర ప్రభుత్వం వినియోగించుకొన్న అనుభవాలూ పెక్కున్నాయి కాగా ప్రస్తుతం తనపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు తనే దర్యాప్తు కమిషన్ వేసుకోడంలో కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఉర్స్ ప్రవర్తన విడ్డూరంగా తోచడంలో ఆశ్చర్యం లేదు. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు సైతం పాటించిన పద్ధతులను కనీసం ప్రస్తుతం తనతో బాటు కేంద్రంచే దర్యాప్తుకు గురి చేయబడిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అనుసరిస్తున్న వైఖరినైనా త్రోసిరాజని కేంద్రంతో తలపడే ధోరణిని శ్రీ ఉర్స్ ఎందుకు ప్రదర్శిస్తున్నారో అనూహ్యంగా వుంది.

శ్రీ ఉర్స్ తనకు సంబంధించిన ఆరోపణలతోబాటు అంతకుముందు ముఖ్యమంత్రులుగా వున్న మాజీ సిండికేట్ నాయకులు శ్రీయుతులు నిజలింగప్ప, వీరేంద్రపాటిల్‌లపై గతంలో వచ్చిన ఆరోపణలను కూడా దర్యాప్తు కమిషన్ పరిశీలనకై నివేదించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌తోబాటు తాజాగా శ్రీ ఉర్స్‌పై అభియోగాల దర్యాప్తుకు కేంద్రం మరో కమిషన్‌ను నియమించింది. కేంద్రం తీసుకోనున్న చర్యను అడ్డుకొట్టేందుకు శ్రీ ఉర్స్ రాష్ట్ర దర్యాప్తు కమిషన్ ఏర్పాటు చేయగా ఆ కమిషన్ పరిశీలనాంశాలు గాని శ్రీ ఉర్స్‌పై యితర ఆరోపణలను విచారించాలని కేంద్రం ఎదురుదెబ్బ తీసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎ. యన్. గ్రోవర్‌తో కేంద్రం నియమించిన ఏకసభ్య కమిషన్ అసలు ఉద్దేశం యిదే. రెండు కమిషన్ల పరిశీలనాంశాలు, పరిధులకు సంబంధించి రాజ్యాంగ, చట్ట పరమైన సమస్య లేమైనప్పటికీ కేంద్ర, రాష్ట్రాల మధ్య వుండవలసిన సత్సంబంధాల సరళికి రాజకీయంగా ప్రతిబంధకం కలిగించే వైఖరిని అటు కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఉర్స్, యిటు కేంద్రంలోని జనతా ప్రభుత్వం అనుసరించడంపట్ల పరిస్థితి మరింత క్లిష్టమవుతుందే తప్ప ఫలితం వేరొకటి కాబోదు.

# ప్రతిపక్ష నాయకులతో కేరళ ప్రభుత్వ చర్చలు

తిరువనంతపురం, మే 23

రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎ. కె. ఆంథోనీ, ఆయన మంత్రివర్గ సహచరులు మధ్య సహకరించుకునే రంగాలను గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.

ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన యీ సమావేశానికి శ్రీయుతులు సంబూద్రిపాద్ ఇకి నయనార్ మార్క్సిస్టు, కె. అంబాదిశేఖరన్ [జనతా] పి. భాస్కరన్ కేరళకాంగ్రెస్ [పతి పక్షం] పి. యం. అబూబకర్ ముస్లిం లీగ్. [పతిపక్షం] ఆర్. యం. నంబియార్ [అర్. యస్. పి] లు హాజరయ్యారు.

ప్రతిపక్షాలకు యీ పర్యటన ఉపకరించాయని చెప్పారు. రెండు పక్షాల పరస్పర సహకారంతోనే రంగాలను గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.

# నక్సలైట్ డిటెన్యూల విడుదలకై డిమాండ్

## నెల్లూరుజిల్లా విద్యార్థి యువజన సమాఖ్యల మెమొరాండం

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, మే 23

అఖిలభారత యువజన సమాఖ్య విద్యార్థి ఫెడరేషన్ల ఏలూరు మేరకు కేసులలో వున్న లేని నక్సలైట్ డిటెన్యూలందరిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా యువజన విద్యార్థి సమాఖ్యలు నేడు జిల్లా కలెక్టర్ పి.ఎ కు ఒక మెమొరాండం సమర్పించాయి.

జాయింట్ ఫ్రెంట్ చెస్, సుబ్రహ్మణ్యస్వామి విషయంలో వ్యవహరించినట్లుగానే నక్సలైట్లపై కేసుల విషయంలో కూడా వ్యవహరించాలని మెమొరాండంలో జనతా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బార్డుండే కమిటీ నివేదికపై పూర్తి దర్యాప్తు జరిపించాలని, నక్సలైట్లపై వున్న అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని మెమొరాండం కోరింది.

కలెక్టర్ పి. ఎ. నుకలుసుకున్న విద్యార్థి యువజన సమాఖ్య ప్రతినిధివర్గానికి శ్రీయుతులు వి. రామరాజు, ఆర్. సత్యనారాయణ, కె. బుజ్జిరెడ్డి, పి. మురళి, యం. సుధాకర్, జి. కృష్ణమూర్తి నాయకత్వం వహించారు.

మెమొరాండంలోని అంశాలన్నింటిని ప్రభుత్వానికి తెలియచేస్తానని కలెక్టర్ పి. ఎ ప్రతినిధివర్గానికి హామీయిచ్చారు.

# ఎస్. ఎస్. యు. ఐ. రాష్ట్ర సదస్సు

## జులై చివరివారంలో

హైదరాబాద్, మే 23

జులై చివరివారంలో నేషనలిస్టు స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి సదస్సు జరపాలని నిన్న యిక్కడ జరిగిన ఎస్. ఎస్. యు. ఐ రాష్ట్ర యూనిట్ సమావేశం నిర్ణయించింది సమావేశానికి రాష్ట్రమంతటినుండి ఎస్. ఎస్. యు. సభ్యులు హాజరయ్యారు.

జులై రెండోవారంలో రాష్ట్రంలో వార్తా సంస్కరణల సమస్యను చర్చించి విద్యార్థి లోకానికిపాయం చేసేందుకు ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందించడం జరుగుతోంది.

ఈ సదస్సుకు రాష్ట్రమంతటినుండి సుమారు 2 వేలమంది ప్రతినిధులు హాజరు కావచ్చునని ఒక ప్రతినిధి చెప్పారు. ఈ సదస్సులో ఎస్. ఎస్. యు. ఐ అధ్యక్షురాలు శ్రీమతి గీతం జి. వి. మకన్ యితర విద్యార్థి నాయకులు ప్రసంగిస్తారు. అలీర్ పాషా అధ్యక్షులుగా 55 మందితో ఒక సన్నాహక సంఘాన్ని కూడా ఏర్పాటుచేశారు. (వి.వి.)

# విరాళాలకై ఆంధ్రసంఘం విజ్ఞప్తి

కలకత్తా, మే 24

దాదాపు మూడు లక్షల ప్రవాసాంధ్రులలో నగరానికి పైపిలకు కార్మిక సోదరులు, వారి కుటుంబాలు నివాస మేర్పరచుకున్న వారు. ఆర్థికంగా వెనుకబడి తమ పిల్లలకు ప్రాంతీయ భాషలను, మాతృ భాషలోను కూడా విద్యా సౌకర్యాలను కల్పించలేని కడుదీనస్థితిలో నున్నవారు. అటువంటి ఆర్థికంగా వెనుకబడియున్న ప్రవాసాంధ్ర కార్మిక సోదరుల పిల్లలకు మన మాతృ భాషయగు తెలుగు భాషలో ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పించి తరువు చెప్పించుట కొరకు సంఘం "నెహ్రూ మెమోరియల్ ఉచిత తెలుగు ప్రాథమిక పాఠశాలను" గార్డెన్ రీచ్‌లో స్థాపించి 155 మందిబాలబాలికలకో ప్రవేశముగా నడుపుచున్నది కలకత్తా గార్డెన్ రీచ్ ప్రాంతం, ఆగ్నేయ రైల్వేకాలనీలో యితర కర్మాగారాల్లో పనిచేస్తున్న వనాసాంధ్రుల సహాయ సహకారాలతో 1976 లో ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

ప్రజాదరణ, చేయూత సహకారం ముఖ్యంగా ఆర్థిక సహాయం లేకపోతే ఏ సంస్థ కూడా తాము తలపెట్టిన మహత్కార్యాన్ని జయప్రదంగా నిర్వహించ లేదు. అందుచేత ఉదార స్వభావులకు ఆంధ్ర ప్రజలు దర్శ సంస్థలు. తెలుగు సంస్థలు ముందరంజ వేసి ఆర్థికంగాను లేక స్కూలుకు కావలసిన వస్తు రూపంగాను మాకు సహాయం చేసి మా సంఘం తలపెట్టిన యీ మహత్కార్యానికి తగిన ప్రోత్సాహం చేయూత సహకారముల నిచ్చి తోడ్పడగలరని ఆశిస్తూ యున్నాము.

# వెంపబంజరు భూముల పంపకం "తతంగం"

## రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ ఎం. ఆర్. పాయ్‌చే విచారణ

నర్సాపురం, మే 24

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా వెంప గ్రామంలోని 600 ఎకరాల బంజరు భూమికి 1976 మే నెలలో పట్టాలు యిచ్చారు.

తొలుత అడవికొట్టి గట్టుపెట్టిన పేదలను కాక పొరుగూరివారికి, ధనవంతులకు, నిజమీగా పట్టాలు యివ్వబడ్డాయని సమగ్ర విచారణ జరపాలని కోరబడింది. దానిపై 1977 మేనెల 19 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ యం. ఆర్. పాయ్ స్వయముగా వెంప వచ్చి వందలాది అభినవుద్ధ పట్టికి ఎంక్వయిరీ చేశారు. గతంలో సాగుదార్లయినవారికి పట్టాలు ఇవ్వని అంశంపై ప్రత్యక్ష సాక్ష్యాలు తీసుకొన్నారు.

సుమారు 2 3 వందలమంది ఈ విచారణకు హాజరయ్యారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పడాల శ్యామసుందరావు కూడా హాజరయ్యారు.

ఈ భూమి తొలుత అడవి బంజరు. అనేక క్రమపరిణామాలకోర్చి స్థానిక పేదలు అడివి కొట్టి గట్టు పెట్టారు. గ్రామ పెత్తందార్లు. స్థానిక జానపదస్థుడు శ్రీ వరకాల శేషావతారం వత్తాసుతో బోగస్ సొసైటి పేరున లీజుకుతీసుకొని పేదల్ని ఖాళీచేయించి తాము ఇతరులకు అమ్మి వేశారు.

ఆ విధంగా కొనుక్కొని భూమిలో గత 4 5 సంవత్సరాలుగా వున్న వారి చే "కిరాయి కమదారులుగా" పేరుపెట్టి పట్టాలు ఇచ్చారు అసలైన నివాసికి పట్టాలు ఇవ్వడ్డాయని, నిజమైన పేర్లతో భూస్వాములు ఈ బంజరు భూమి అనుభవిస్తున్నారని, వీరి పట్టాల్ని రద్దుపర్చి స్థానిక పేదలకు పట్టా యివ్వాలని శ్రీ శ్యామసుందరరావు ఈ సందర్భమున రెవిన్యూబోర్డు మెంబరుగారికి విపులంగా వివరించారు.

బొందాడలంక, ఏరియాలో నిజానికి పట్టాలు పొందిన ధనవంతుల్ని తొలగించి స్థానిక పేదలకు పట్టాలిచ్చిన ఉదంతాన్నికూడా పేర్కొన్నారు.

సుమారు 100 యకరాల భూమికి పట్టాలు యివ్వలేదని కొన్ని పట్టాలు పెండింగులో వున్నాయని ఆరోపణ భూమి కొంత మిగులుతుందని ఆ భూమి స్థానిక పేదలు గతంలో అడివికొట్టి తొలిగించబడిన వారికిఇవ్వబడుతుందని రెవిన్యూ బోర్డు సభ్యులైన శ్రీ ఎం. ఆర్ పాయ్ అన్నారు. జిల్లాకలెక్టరు జిల్లా రెవిన్యూ అధికారి నర్సాపురం సబ్ కలెక్టరు నర్సాపురం తహసీల్దారు, తదితర రెవిన్యూ సిబ్బంది ఈ పందర్శనలో వెంట వచ్చారు.

గతంలో అడవి కొట్టిన స్థానిక పేదలు చాలామంది వ్యవసాయ పనుల నిమిత్తం పొరుగూరు వెళ్ళారు అందువలన వారి పక్షాన హాజరు కాలేక పోయారు గత సాగుదార్ల లిస్టుతో కూడిన పిటిషన్ విచారణాధికారులకు అందచేయబడింది.

జానపదస్థులు శ్రీ వంకా సత్యనారాయణ ప్రత్యేక కృషి వలన ఈ పునర్విచారణ జరిగింది.

# ఆసిఫాబాద్‌లో 300 మందితో ప్రదర్శన

## అధిక ధరలకు నిరసనగా

ఆసిఫాబాద్, మే 24

ప్రజల్లో యువజన, విద్యార్థి సమాఖ్యల పిలుపు మేరకు అధిక ధరలకు నిరసనగా ఆసిఫాబాద్‌లో ఈ నెల 17 వ తేదీన 300 మందితో ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో ఆసిఫాబాద్, నిర్మూర్ తాలూకాలనుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థి యువజన సమాఖ్యలు, కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఈ ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనకు జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ వి. నరసయ్య, జిల్లా యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి శ్రీ జి. మల్లేశ్, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. మొందయ్య, నాగబ్‌నగర్ పట్టణ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. రాజయ్య, కార్యదర్శి శ్రీ జి. రాజన్న తదితరులు నాయకత్వం వహించారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం నుండి ప్రదర్శన బయలుదేరి పట్టణంలోని ప్రధాన వీధులగుండా కొనసాగింది.

దరలు తగ్గించాలని, ఆసిఫాబాద్‌లోని బస్సులను సకాలంలో నడపాలని, బంజరు భూములను వెంటనే పంచాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

అనంతరం సబ్‌కలెక్టర్‌కు మెమొరాండం అందచేశారు.

# యునైటెడ్ బ్రెవరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రథమ మహాసభ

హైదరాబాద్, మే 24

యునైటెడ్ బ్రెవరీస్ ఎంపాయీస్‌యూనియన్ ప్రథమమహాసభ ఇటీవల మాదాపంలో శ్రీ అమ్‌రోక్‌రామ్ అధ్యక్షతన జరిగింది.

మహాసభలో యూనియన్ కార్యకలాపాలపై శ్రీ కె. ఆర్. మల్లయ్య నివేదికను ఇస్తూ కార్మికులపై వగసాదింపు చర్యలకు, లాక్ అవుట్‌కు నిరసనగా, వేతనాల సవరింపుకు జరిగిన పోరాటాలను వివరించారు. ఈ పోరాటాల అనుభవాలవలన శ్రీ జి. సంజీవరెడ్డి నాయకత్వానికి స్వస్తిచెప్పి, ఆయనస్థానంలో శ్రీ అమ్‌రోక్‌రామ్‌ను ఎన్నుకుని, యూనియన్‌ను ఎఐటియుసికి అనుబంధించడం జరిగిందని తెల్పారు.

అంతకు ముందు శ్రీ అమ్‌రోక్‌రామ్ అధ్యక్షోన్యాసం చేస్తూ కార్మికులు జరిపిన వీరోచిత పోరాటాలకు అభినందించారు.

కనీస బోనస్ 8 33 శాతం సాధించుటకు, నగదు రూపంలో నిర్బంధ డిపాజిట్ సొమ్మును తిరిగి రాబట్టు కొనుటకు, కార్మికుల ట్రేడ్ యూనియన్ హక్కుల పునరుద్ధరణకు కార్మికులు ఐక్యంగా నిలవాలని ఆయన అన్నారు.

బ్రెవరీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజర్ చీఫ్ ఎక్కౌంట్సు ఆఫీసర్ శ్రీ నందీశ్వర్ కూడా మహాసభకు హాజరయ్యారు.

మహాసభలో కొన్ని తీర్మానాలు, కార్మికుల డిమాండ్లను ఆమోదించిన తదుపరి 1977-78 సంవత్సరానికి శ్రీ అమ్‌రోక్‌రామ్‌ను అధ్యక్షులుగాను, శ్రీ కె. ఆర్. మల్లయ్యను ప్రధాన కార్యదర్శిగాను మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# 40 శాతం కూలి రేటు పెంచాలి

## ఏలూరు జిల్లా కార్మికుల డిమాండ్

ఏలూరు, మే 22

ఆహారవస్తువుల ధరల పెరుగుదల రీత్యా, ఈనాటి కనీస జీవిత అవసరాల రీత్యా 40 శాతం కూలి రేట్లు పెంచాలని రాత్రి సమయంలోలోడింగు, అన్‌లోడింగులో పాల్గొన్న కార్మికులకు అదనంగా 50 శాతం పెంచాలని, కార్మిక చట్టాలు జట్లు, హమాలీస్, ముఠా కార్మికులకు మొత్తంగా అన్ని ప్రదేశాలవారికి అన్వయించాలని ఏలూరు పట్టణం జట్లు, లాగుడుబళ్ళ కార్మికసంఘం వార్షిక మహాసభ డిమాండ్ చేసింది.

కార్మిక నాయకులు శ్రీ కుంచేలప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం పంపబడ్డ లెటర్లైనా దక్కకపోతే వారి కుటుంబానికిదు. 100 లు ఆర్థిక సహాయం చేయాలని తీర్మానించింది.

శ్రీయుతులు కుంచే అప్పారావు అధ్యక్షులుగా, పిల్లా అప్పారావు, మాదిన వెంకట్రావులు ఉపాధ్యక్షులుగా, పిట్టా కొండయ్య కార్యదర్శిగా, బదిరెడ్డి అప్పారావు, నీటివల్లి వరహాలు సహాయ కార్యదర్శులుగా, గంపా వెంకటరమణ కోశాధికారిగా ఎన్నికయ్యారు.

పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పూడి అప్పలస్వామి, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు సంకు అప్పారావు, ఎ. సర్వేశ్వర్రావు, మర్చెంట్స్ ఛాంబర్ కార్యదర్శి శ్రీ కాంతారెట్టి వెంకటేశ్వరరావు, పట్టణ ఫ్యాక్టరీ లేబర్ యూనియన్ కార్యదర్శి శ్రీ మారిశెట్టి రమణ ప్రసంగించారు.

# ధరల పెరుగుదలను అరికట్టాలి

## తాపీ కార్మికుల ప్రదర్శన

ఏలూరు, మే 22

ఏలూరు పట్టణం తాపీ పని కార్మికులు శ్రీయుతులు — పురుషులు పెద్దయెత్తున కదలి ఆహార వస్తువుల అధిక ధరలు తగ్గాలి, బియ్యం కిలో 1.50 పైసలకే అమ్మాలి, సిమెంట్ ధారాళంగా సరఫరా కావాలి, బ్లాక్ మార్కెటును అరికట్టాలని నినదిస్తూ పట్టణ ప్రధాన వీధులగుండా ఊరేగింపు జరిపారు. ప్రభుత్వం ఈ విషయంలో చేస్తూ వున్న జాప్యాన్ని సహించమని హెచ్చరించారు.

## అధిక ధరలకు నిరసన

భారత యువజన - విద్యార్థి సమాఖ్యల పిలుపునుసరించి స్థానిక కాలేజి పట్టణ యువజన సమాఖ్య అధ్యక్షుని నిర్వహణలో ప్రగతి గ్రంథాలయ ఆవరణలో బహిరంగ సభ జరిపి ఆహార వస్తువుల ధరలను అదుపులో పెట్టక ప్రజలను నానా బాధలకు గురి చేస్తున్న ప్రభుత్వాన్ని, దాని విధానాలను నిరసించారు. పెట్టుబడిదారీ విధానం, దాని ప్రతినిధిమైన ఈ ప్రభుత్వం అవలంబించే విధానాలవల్ల ధరలు ఎలా పెరుగుతున్నదో పోరుకు నిరసనగా పోరాటానికి సమాయత్తం చేయాలని వక్తలు ప్రసంగించారు.

విద్యార్థి సమాఖ్య నాయకులు శ్రీ యన్. యస్. హనాన్ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు ఇందుకూరి సుబ్బరాజు, ఎ. సర్వేశ్వరరావులు ప్రసంగించారు.

యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ బి. కె దుర్గారావు ముగింపు మాటలతో కార్యక్రమం పూర్తి అయింది.

# ప్రివియస్ పరీక్షలు వాయిదా

విశాఖపట్నం, మే 24

నాన్ సెమిస్టర్ క్రింద ఎం.ఎ. ప్రివియస్ (అన్ని బ్రాంచీలు) ఎం కాం ప్రివియస్ పరీక్షలను ఆంధ్ర విశ్వవిద్యాలయం జూన్ 20 వ తేదికి వాయిదా వేసింది.

# కైకలూరులో బహుళార్థ సాధక పంపిణీ కేంద్రం ఏర్పాటు

## భారత రిఫైనరీస్ సంస్థ ఆధ్వర్యాన

గుడివాడ, మే 24

భారత రిఫైనరీస్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమంగా కృష్ణాజిల్లా కైకలూరులో నెలకొల్పిన బహుళార్థసాధక పంపిణీ కేంద్రానికి జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. రావు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు "శ్రీ రావి సర్వీస్ స్టేషన్" అనే పేరుతో ప్రారంభించిన ఈ కేంద్రానికి శ్రీ రావి రామయ్య ఏజంటుగా ఉన్నారు. ఈ కేంద్రంలో పెట్రోలు, కిరోసిన్‌తోబాటు ఎరువులు, పెనిసైడ్సు, సబ్బులు, టైర్లు, టైర్ పైప్సు, ప్యాన్సు, సామానులు, స్టాంపులు, పోస్టర్ కార్డులు వస్తువులతో సహా గ్రామీణులకు ఉపయోగపడే అన్ని వస్తువులను సరిసమైన ధరలకు విక్రయించడం జరుగుతుంది.

దీనికి అనుబంధంగా నెలకొల్పిన ఆరోగ్య పంక్షేమ సేవా కేంద్రాన్ని శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రారంభించారు. ప్రతిరోజూ 3 గం॥ నుండి 4 గం॥ వరకు పనిచేసే ఈ కేంద్రంలో డా॥ జి. సత్యన్నారాయణప్రసాద్ రోగులను పరీక్షచేసి మందులు ఇస్తారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. రావు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ గ్రామీణరైతాంగానికి, కార్మికులకు ఉపయోగపడే అన్ని వస్తువులు లభ్యం అయ్యేట్లు చూడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ పిన్నమనేని తమ ప్రసంగంలో కైకలూరు చుట్టుపట్ల గ్రామాల ప్రజలు ఈ కేంద్రంలో వస్తువులు కొని సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, ఇలాంటి కొత్తతరహా కేంద్రాలను చేపట్టినందుకు భారత రిఫైనరీస్ సంస్థ వారిని అభినందించారు.

ఏజంటు శ్రీ రావి రామయ్య ఈ పరిక్రమలో తమ 41 ఏండ్ల అనుభవాన్ని పంచుతూ ప్రజలు సహకరించితే వారికి కావలసిన అన్ని వస్తువులు ఈ కేంద్రంద్వారానే ఎంతటి అడ్డు అయినా వెనుకాడక సరఫరా చేస్తామని వాగ్దానం గావించారు.

తొలుత భారత రిఫైనరీస్ డివిజనల్ మేనేజరు శ్రీ యస్ కె దేవి స్వాగతం చెబుతూ ఈ కేంద్రం ఆశయాలను వివరించారు.

గుడివాడ ఆర్. డి ఓ శ్రీ వి. యస్ శంకరనారాయణ మ్యానేజింగ్ ఇంజనీరు శ్రీ జట్టి నేత్ర రిప్రజెంటేటివ్ శ్రీ సి మదన గోపాల్ రావి దుర్గాప్రసాద్ కొటికలపూడి వీరాంజనేయస్వామి, ఇంకా అనేక ప్రముఖులు సభకు విచ్చేశారు. శ్రీ రావి దుర్గాప్రసాద్ వందనసమర్పణ చేశారు.




# ఆంధ్ర రాజధానిలో భారత యువజన మహాసభ

హైదరాబాద్, మే 20

వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 2 0 మంది ప్రతినిధులతో నిన్న సాయంత్రం ఇక్కడి ఉత్సాహ పూరిత వాతావరణంలో అఖిల భారత యువజన సమాఖ్య ద్వితీయ మహాసభ ప్రారంభ మయింది. ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. సమాఖ్య కార్యదర్శి శ్రీ శారదా మిత్రతన నివేదిక ప్రవేశపెడుతూ రాష్ట్రంలోను, కేంద్రంలోను యువజనుల సంక్షేమానికై ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పరచాలని సూచించారు.

మహాసభ విధ్యహణకై ఒక అధ్యక్షవర్గం ఏర్పడింది.

బెంగాల్ యువజనుల గీతాలాపనతో మహాసభ ప్రారంభమైంది.

పశ్చిమ బెంగాల్‌నుండి 57 గురు, కేరళనుండి 15 మంది, పంజాబ్‌నుండి నలుగురు, ఆంధ్రప్రదేశ్‌నుండి సుమారు 100 మంది ఇలా అన్ని రాష్ట్రాలనుండి ప్రతినిధులు హాజరైనారు. యువతీ ప్రతినిధులు కూడా వున్నారు.

ఈ మహాసభకు ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ దాదా సాహెబ్ ప్రతినిధిగా వచ్చారు. దేశంలోని ఇతరయువజన సంస్థలతరపునకూడా సాహాయ్య ప్రతినిధులు వచ్చారు.

## అధ్యక్షవర్గం

మహాసభ ఆరంభంలో ఈ సమాఖ్య అధ్యక్షులు శ్రీ వాసుదేవన్ నాయర్ ఎం. పి., శ్రీ కృష్ణన్‌తంబ్ చౌదరి, శ్రీ సుకుమారిగుప్త, శ్రీ లేత్సన్‌పింగ్ శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణగార్లతో ఒక అధ్యక్ష వర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి, ఇతర కార్యదర్శులతో కూడిన ఒక సారధ్య సంఘాన్ని ఎన్నుకున్నారు.

చైనా, జపాన్, వియత్నాం, కొరియా సోషియట్ దేశం నుంచి విదేశాల యువజన సంఘాలనుండి, భారత దేశంలో యూత్ హాస్టర్స్ అసోసియేషన్, కిసాన్‌సభ, ప్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ మున్నగు సంస్థలనుండి శుభాకాంక్ష సందేశాలు వచ్చాయి.

నేడు సంహార యువజన సంస్థ ప్రతినిధి ఒకరు వచ్చారు.

21-5-1961

# ఆంధ్ర జిల్లాలన్నింటా బస్‌లజాతీయీకరణ

## అనంత రామకృష్ణన్ కమిటీ పథకానికి రోడ్ కార్పొరేషన్ బోర్డు ఆమోదం

హైదరాబాద్, మే 16

బస్సుల జాతీయకరణను ఆంధ్ర జిల్లాలన్నింటికి వర్తింప చేయాలని అనంత రామ కృష్ణన్ సంఘం తయారు చేసిన పథకాన్ని స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు బాగు అంగీకరించారని ఇక్కడి వర్గవర్గీయంగా తెలియ వచ్చింది.

నిన్న ఇక్కడ సమావేశమైన డైరెక్టర్ల బోర్డు యీ నివేదికపై నిర్ణయం చేసింది.

బోర్డు కార్పొరేషన్ కార్యకలాపాలను క్రమ వర్ధతిలో సమర్థవంతంగా, లాభదాయకంగా వుండేలాగున కొత్తప్రాంతాలకు విస్తరింప చేయడం గురించి పరిశీలించమని ఈ అనంత రామకృష్ణన్ సంఘాన్ని గత ఏడాది జూలైలో నియమించారు.

ఐన్సు జాతీయకరణ గుంటూరుజిల్లాలో అమలుపరచిన తర్వాత కార్పొరేషన్ ప్రతిపాదించిన విధంగా తూర్పుగోదావరి జిల్లాకు గాక నెల్లూరుజిల్లాకు దానిని విస్తరింప చేయాలని ఈ సంఘం సిఫారసు చేసింది.

ఆంధ్ర జిల్లాలు ఈ క్రింది వరుస వారీగా బస్సు జాతీయకరణను అమలు జరపాలని బోర్డు నిర్ణయించింది.

గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు తూర్పు గోదావరి, విశాఖపట్నం. శ్రీకాకుళం జిల్లాలు.

ఈ జాతీయకరణను ఈ క్రిందివిధంగా అమలుజరపాలనిగూడా నిర్ణయించారు:

1961 - 62 గుంటూరు జిల్లా 1962 - 63 నెల్లూరు, చిత్తూరు, జిల్లాలు. 1963-64 కడప, కర్నూలు జిల్లాలు, 1964-65 అనంతపురం, తూర్పు గోదావరి జిల్లాలు, 1965-66 విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు.

ఈ జాతీయకరణకు మొత్తం రు. 18 కోట్లు ఖర్చవుతుంది కాని కేంద్రం ఇచ్చేది రు. ఒక కోటి 17 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మూడు కోట్ల లక్షల రూపాయలు కలుపుకొని కార్పొరేషన్ వద్ద తృతీయ త్రైమాసికంలో రు. పది కోట్లు మాత్రమే వుంటుంది.

కర్నూలు జిల్లాలో రవాణా కోసం ఈ కార్పొరేషన్ కొత్తగా 1500 బస్సులను కొనవలసి వుంటుంది.

18-5-1961

# పాలిటెక్నిక్ తరలింపుకు నిరసన: 

ఏజంట్లు కావలెను

1978 పొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను 50 శాతం కమిషన్. ఇహపుకలు వివరాలు ఉచితం దరఖాస్తు చేయుండి.

SRI GAYATHRI CALENDARS.
38. Arisikoluvan Street,
SIVAKASI.

ఏజెంట్లు కావలెను

1978 పొమ్మల కేలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను 50 శాతం కమిషన్, తక్కువధర. వివరాలు ఉచితం

Sujatha Fine Printing Press
P B. 99. Sivakasi,

జగ్గయ్యపేట గ్రామపంచాయతీ

## ప్రకటన

ROC. No. A3/528/74

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట గ్రామ పంచాయతీ ఎరియాలో(అనగా ఎర్రకాల్వకు తూర్పు గ్రాంతము మినహాయించి) నుంచివిటి నరసమా సతకముకింద యిండ్లకు వ్రయివేటు సర్వీసు కనెక్షన్లు మంజూరుచేయు నిమిత్తం కావాల్సినవారిమండి 6-6-77 మొదలు 8-6-77 వరకు అఫీసు పనిచేయు వేళలయందు దరఖాస్తులు మరియు దరఖాస్తులతో బాటు నిర్ణయించబడిన విరాళము పొమ్ము రు 800/- సదరు గ్రామ పంచాయతీ స్పెషలు అఫీసరుగారిచే స్వీకరించబడును

N.B. 1. లగడ దాఖలు చేసికొనబడిన దరఖాస్తులు రద్దుపరచబడును.

2. పంచాయతీ నీటి సరఫరా విధులయందు నిర్ణయించబడిన నిబంధనల ప్రకారము దరఖాస్తులు పరిశీలించబడి ప్రస్తుతము బాకీలున్న 92 కనెక్షన్లు మాత్రమే మంజూరు చేయబడును.

3 మంజూరు కొరకని దరఖాస్తుదారుల విరాళములు వాపసు చేయబడును.

4 విరాళము చెల్లించబడని దరఖాస్తులు విరాకరించబడును

5. దరఖాస్తు ఫారంయొక్క నమూనా పంచాయతీ కార్యాలయమువద్ద పొందవచ్చును.

6. ఎర్రకాలువ తూర్పు భాగపు ప్రాంతము అనగా సీతారాంపురం మొదలగు ప్రాంతములు నీటి సరఫరా విస్తరణ పథకము క్రింద వున్నందున, సదరు ప్రాంతములకు సర్వీసు కనెక్షన్లు ప్రత్యేకముగా ప్రకటింపబడును

(సం) టి. దేవరాజ సుధి,
స్పెషల్ అఫీసరు,
గ్రామ పంచాయతీ, జగ్గయ్యపేట.
21-5-77

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రవాణాశాఖ, భవనములశాఖ

గుంటూరు సర్కిలు, హనుమంతుపేటలోని యింజనీరింగు కార్యాలయము, గుంటూరు

### చిట్ టెండరు నోటీసు

నెం. 3/77-78 ది 20.5.77

ఆంపిక్ కాంట్రాక్టు పద్ధతిలో నీటి చేయబడిన టెండరు యీ దిగువ పేర్కొనబడిన పనికి ది 6-7-77 సాయంత్రం 3-30 గంటల వరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4-40 గంటలకు తెరువబడును.

టెండర్ తరగతి (సివిల్) కాంట్రాక్టర్లుగా నమోదైనవారూ, ఇటువంటి పనులు చేయుటలో అనుభవము గడించిన కాంట్రాక్టర్లు టెండరు పెట్టుటకు అర్హులు.

టెండరు షెడ్యూలు సదరు దరఖాస్తుదారులు ది 25.6.77నుండి ది 27.6.77 వరకు కార్యాలయము పనిచేయు వేళలలో వ్యయముగానూ అధికారము పొందిన ఏజెంట్ల ద్వారానూ పొందవచ్చును.

టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టిపరిస్థితులలోను తిరిగి ఇవ్వరాదు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపబడవు.

టెండరుతో దరావత్తు రు. 15 000 అకు తగలనుకొని డిమాండ్ డ్రాఫ్టుగాని ఇతర పద్ధతిగాని రిజర్వాయరు నిర్మించుట, కోరబడినది.

పై పనికిగాను పిలిచిన టెండరు తేదీని ఈ క్రింద తనఖరచిన విధముగా పొడిగించబడినది.

| | | |
|---|---|---|
| 1. | టెండరు తేదీ | 22 6 77 |
| 2 | టెండరు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది | 10 6.77 |
| 3 | టెండరు షెడ్యూల్సు లభ్యమగు తేది | 15.6 77 నుండి 17 6.77 |

ఇతర వివరములలో మార్పులు లేవు

(సం) సయ్యద్ జైనుల్లాబుద్దీన్
సూపరింటెండింగ్ ఇంజనీరు
ఇరిగేషన్ సర్కిలు, చిత్తూరు

# రైతాంగ సమస్యలపై ఆందోళనా కార్యక్రమం

## ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ నాయకుల పిలుపు

హైదరాబాద్ మే 24

రాష్ట్రంలో రైతాంగాన్ని ఎదుర్కొనే తక్షణ సమస్యల పరిష్కారానికి రైతు కార్యకర్తలు పిందనే ఈ క్రింది కార్యక్రమాన్ని చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ అధ్యక్షులు, కాసాని మండలి సర్యులు శ్రీ వై. వి. కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ నహెచ్ రాజేశ్వరరావు, కార్యదర్శులు శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వరు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో ఇలా వుంది.

ఈ మధ్య కాలంలో రైతాంగంపై వస్తుల భారం పెరగడంతోపాటు ఉత్పత్తి ఖర్చులు, నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగాయి ఇదే కాలంలో తాము సందించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతాంగం ఆర్థికంగా చాలా బాధ పడుతున్నారు. ఇది సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుత్త సంస్థలకు వాణిజ్య వర్గాలకు అనేక సౌకర్యాలు చేకూర్చి పెడుతూ రైతాంగంపై భరించరాని ఆర్థిక భారాన్ని మోపుతున్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా తక్షణ సమస్యల పరిష్కారానికై రైతాంగంతో పనిచేయాల్సి వుంది. ఈ క్రింది సమస్యలపై రైతాంగాన్ని సమైక్యపరిచి ఆందోళన పోరాటాలను నడిపాలి.

### రైతాంగ సమస్యలు

1. వాణిజ్య పంటల వన్నును వచ్చే పనలి నుండి రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం సర్వత్రనదే. అతివృష్టి, అనావృష్టి వరిస్థితుల వల్ల విస్తార ప్రాంతములలో పంటలు దెబ్బతిన్నాయి అందువలన వాణిజ్య పంటల వన్ను ఈ పనలికి కూడా రద్దు చేయాలి ఇప్పటికే వసూలు చేసిన సందర్భాలలో ముదరా ఇవ్వాలి.

2 ఆదనపు నీటి తీరువా విధింపు మేజర్ ప్రాజెక్టులకింద భూములకే పరిమితం చేయాలి

3 (1) ఎల్ టి. సర్వీసులకు కొత్త నీటిపన్ను అమర్చాలని, అలా అమర్చనిచో 1977 జూన్ నెల నుండి అనాదనపు పన్ను వసూలు చేస్తామని విద్యుచ్ఛక్తి శాఖ జారీ చేసిన మెమోను రద్దు చేయాలి.

(II) వ్యవసాయానికి వాడే విద్యుచ్ఛక్తిని వాడిన మేరకే బిలు వేసి వసూలు చేసుకోవాలి. ప్రతి హార్సుపవరుకి యింత అని ఫిక్స్డ్ ఛార్జీలు వసూలు చేయడాన్ని రద్దుచేయాలి.

(III) ఆశ్రమ - ఉపయోగం జరిగిందనే పేరుతో యూనిట్ కు రూ పాయి చొప్పున విధిస్తున్న అదనపు ఛార్జీని రద్దుచేయాలి.

(IV యూనిట్ కు విధించే ఛార్జీ లోతు బావులకు తక్కువగా ఉండాలి

(V) విద్యుచ్ఛక్తి చట్టములో ప్రజాతంత్రమైన సవరణలు తీసుకొని రావాలి.

4 కుటుంబ అవసరాలకు దాలీదారుని ఆదాయం వస్తున్న చిన్నకమతాలను ఎన్ను భారం నుండి మినహాయించాలి ఇందుకు తొలిదశగా 2 హెక్టార్లు మెట్టగాని లేదా 1 హెక్టారులోగా మాగాణి భూమిగాని వున్న పేద రైతాంగంపై భూమి శిస్తును రద్దు చేయాలి అయితే 10 రూపాయల లోపు మెట్టశిస్తు మినహాయింపు పొందుకున్న వారికి భంగం కలుగకుండా చూడాలి.

5. గ్రామీణ ప్రాంతములో రైతాంగానికి సహకార సంఘాల ద్వారా, వాణిజ్య బ్యాంకుల ద్వారాను తగినంత సరఫరా తక్కువ వడ్డీపై సకాలములో అందేటట్లు చూడాలి

6. రైతు పండించే ముఖ్యమైన పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించాలి. అవి రైతులకు అందేటట్లు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఆహారధాన్యాల లోకు వ్యాపారాన్ని, పక్కిరి, జనవనర, తొలి మిల్లులను జాతీయం చేయాలి

7. ఎరువులు, క్రిమిసంహారక మందులు వ్యవసాయానికి అవసరమైన యితర ఉత్పాదకాలు, నిత్య జీవితావసర వస్తువుల ధరలను 1973 నాటి స్థాయికి తగ్గించి నాటివి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా సప్లయి చేయాలి.

8 పేద రైతుల వ్యవసాయ కూలీల చేతివృత్తులవారికి రుణవిమోచన చట్టాన్ని సక్రమముగా అమలు జరపాలి. ఈ వర్గాల వారికి ప్రత్యామ్నాయ రుణ సౌకర్యాలు కల్పించాలి.

9. భూములకు సంబంధించిన వివరాలతో పట్టాదారు పాస్ బుక్కులను రైతులకు తక్షణమే సప్లయి చేయాలి.

10 దేవాదాయ, ధర్మాదాయ పక్క భూములు కౌలుకు చేస్తున్న పేదలకు నామమాత్రపు రేటుపై పట్టా హక్కు కలుగజేయాలి

11 తెలంగాణాలోని వతన్ దారీ విధానాన్ని రద్దుచేయాలి.

12. దేవదాయ చేయబడిన రక్షిత కౌలుదారుకు భూమిపైన కట్టాయిస్తిందాలి. 38 వ నిబంధనను అచ్చితముగా అమలు జరపాలి.

13 తెలంగాణాలో యీనాం రద్దు చట్టాన్ని తీవ్రముగా సవరించి జరిగిన క్రయ విక్రయాలను చట్టబద్ధం చేయాలి.

14 1970 వరకు సాగులోకి తెచ్చిన అటవీ భూములను, పోడులతో సహా పట్టాల నివ్వాలి.

15 రాష్ట్రంలో కాంక్షనైన మైనరు ఇరిగేషన్ పనులను వెంటనే ప్రారంభించాలి. కరువు, మెట్ట ప్రాంతాలలో భూగర్భ జలాలను పైకితీసి వ్యవసాయమునకు సప్లయి చేయాలి.

పై పేర్కొన్న కార్యక్రమం అమలు జరుపుటకు రైతు కార్యకర్తలు వెంటనే యీ క్రింది కార్యక్రమం చేపట్టాలి.

1) రైతాంగాన్ని సమీకరించడానికి విస్తృత ప్రాతిపదికపై తాలూకా, జిల్లా రైతు సదస్సులు జరపాలి

(2) కోర్కెలు గల విజ్ఞాపన పత్రాలపై సంతకాలు సేకరించే ఉద్యమాన్ని ప్రారంభించాలి.

(3) ఈ కోర్కెలను తెలియచేస్తూ విరివిగా మీటింగులు పెట్టాలి.

(4 గ్రామాలలో యీ కోర్కెలు ప్రతి రైతు వద్దకు పోయేటట్లు చూడాలి.

(5. ప్రభుత్వం సత్వరమే ఈ కోర్కెలను పరిష్కరించని యెడల పోరాటాలకు రైతాంగాన్ని సిద్ధపరచాలి.

## మానుకోట తాలూకా యువజన-విద్యార్థి సమాఖ్యల సమావేశం

మానుకోట, మే 24

మానుకోట తాలూకా యువజన, విద్యార్థి సమాఖ్యల సమావేశం ఇటీవల శ్రీ ఎం. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది.

సమావేశములో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బంధ్యాల పోమిరెడ్డి కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానాలు, యువజనుల కర్తవ్యాల గురించి వివరించారు.

తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం.లక్ష్మీనారాయణ తాలూకాకార్యక్రమ పరిస్థితి గురించి వివరించారు

సమావేశం చర్చించి మూడు తీర్మానాలు ఆమోదించింది.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని వత్వరగా నిర్మాణము చేయాలని, అధిక ధరలను తగ్గించాలని సమితి తీర్మానించి, ఆమోదించింది,తర్వాత శ్రీదాసరి నారాయణందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## ఆర్. డి. వోకు మెమొరాండం

తాలూకా యువజన విద్యార్థి సమాఖ్యల కార్యకర్తలు 50 మంది ఈ నెల 17 న ఆర్. డి వోకు మెమొరాండము నుయిచ్చారు.

అధిక ధరలను తగ్గించాలని, ప్రభుత్వ పంపిణీ, వ్యవస్థ ద్వారా చౌక దుకాణాలు పెట్టించి, పేదలకు నిత్యావసర వస్తువులు అందేటట్లు చూడాలని మెమోరాండములో కోరారు.

తాలూ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖపట్టణంలోనే కాకుండా పత్వరమే నిర్మాణం ప్రారంభించాలని. వెంటనే నక్సలైట్ ఖైదీలందరిని విడుదల చేయాలని మెమోరాండములో కోరారు.

## గుంటూరుజిల్లాలో ఆంధ్రప్రాంత వేసవి రాజకీయ శిక్షణా శిబిరం

గుంటూరు మే 24

ఆంధ్ర ప్రాంత విద్యార్థి యువజన వేసవి రాజకీయ శిక్షణా శిబిరం జూన్ 7,8 9 10 తేదీలలో గుంటూరుజిల్లాలో జరుగుతుంది

శిబిరం జరిగే స్థలం త్వరలోనే తెలియచేయటం జరుగుతుంది. ప్రవేశ రుసుం 12 రూపాయలు చెల్లించాలి. శిబిరం 7 వ తేదీ ఉదయానికి ప్రారంభ మవుతుంది అందువల్ల విద్యార్థులు సకాలంలో చేరుకోవాలి. ఎక్కువమంది విద్యార్థులను సమీకరించేందుకు జిల్లా బాధ్యులు కృషి చేయాలని ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వి స్టాలిన్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాయలసీమ ప్రాంత శిక్షణా శిబిరాలు

తిరుపతి మే 23

రాయలసీమలోని యువజన, విద్యార్థులకు నాలుగు రోజులపాటు వేసవి రాజకీయ శిక్షణా శిబిరాలు జూన్ రెండవవారంలో నిర్వహించనున్నారు.

అనంతపురం, కర్నూలుజిల్లాలయువజన, విద్యార్థులకు కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలోని బొప్పనపల్లెలో ఒక శిబిరాన్ని నిర్వహిస్తారు. చిత్తూరు, కడపజిల్లాల యువజన విద్యార్థులకు కడపలో మరొకటి నిర్వహిస్తారు.

ఈ శిబిరాలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయవలసిందిగా రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె నారాయణ, ఆ యా జిల్లాలలోని యువజన విద్యార్థి నాయకులకు విజ్ఞప్తి చేశారు.

## పోలీసు సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి రు. 3 లక్షలు మంజూరు

కర్నూలు, మే 24

కర్నూలులో పోలీసు ఇన్స్పెక్టర్ల, సబ్ ఇన్స్పెక్టర్ల శ్రేణికి చెందిన అఫీసర్లకు క్వార్టర్లను నిర్మించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ రు. 3 లక్షలు మంజూరు చేసింది.

ఈ జిల్లాలో పోలీసుసిబ్బందికి నిర్మించే క్వార్టర్ల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించే నిమిత్తం పోలీసు అడిషనల్ ఇన్స్పెక్టర్ జనరల్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పి.వి. కృష్ణమూర్తియాదవ్ త్వరలో జిల్లాలో పర్యటించనున్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్‌కు స్థానం

హైదరాబాదు, మే 23

రాష్ట్ర ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్‌ను గుర్తించి ప్రభుత్వం స్టాఫ్ కౌన్సిల్‌లో స్థానం కల్పించాలని అసోసియేషన్ నాయకులు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## వాయిదాల పద్ధతి

రాజకోట 5, 6, 8 10 హార్స్‌పవర్‌గల డీజిల్ ఇంజన్లు వ్వల్ప వాయిదాల పద్ధతిపైన అమ్మబడియున్నవి. వివరములకు: శ్రీరాధాకృష్ణ ఏజన్సీస్, గుణదల, విజయవాడ-5

## కృష్ణా పశ్చిమడెల్టా ఆయకట్టు భూములకు జూన్ 1 నుండి నీరు

### గుంటూరు జిల్లా కలెక్టర్ ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మే 23

ఖరీఫ్ సాగు ముందుగా ప్రారంభించుటకు వీలుగా కృష్ణా పశ్చిమ డివిజన్‌లోని అన్ని కాలువలకు జూన్ 1 కి నీరు వదలనున్నట్లు గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఆర్. కుప్పారావు జిల్లా గజెట్‌లో ప్రకటించారు.

కృష్ణా పశ్చిమ డెల్టాలోని 88 163 ఎకరాలు కాలువల చివర భూములలో ముందుగా నాట్లు వేయుటకు వీలుగా నీరు వదల బడుతున్నదని జిల్లాకలెక్టరు పేర్కొన్నారు.

ఇందులో దుగ్గిరాల సెంట్రల్ డివిజన్‌లోని 17,103 ఎకరాలు, రేపల్లె ఈస్ట్ సబ్ డివిజన్‌కు చెందిన 44 998 ఎకరాలు బాపట్ల వెస్ట్రన్ సబ్ డివిజన్‌కు చెందిన 19 546 ఎకరాలు, చీరాల సబ్ డివిజన్‌కు చెందిన 6 516 ఎకరాలలో ఖరీఫ్ పంట ముందుగా నాట్లు వేయుటకు నీరు వదలుతున్నట్లు జిల్లా కలెక్టరు తమ ప్రకటనలో వివరించారు.

### వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సూచనలు

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సర్వారెడ్డి యీ క్రింది సూచనలు చేస్తున్నారు.

గ్రామాలలోని రైతులు జూన్ 5 వ తేదీ నాటికి దుక్కులు ప్రారంభించాలని, తమ గ్రామాల సమీపవ్యవసాయ శాఖాధికారులతో సంప్రదించి వివరాలు తెలుసుకుని వరి నారు మళ్ళు పోసుకొనాలని కోరారు. సకాలంలో నారు అందుటకు అవసరమయిన యెడల సామూహిక వరి నారుమళ్ళను రైతులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అధిక దిగుబడినిచ్చు జగన్నాథ్, ఆర్. పి-6-17 మొదలగు విత్తనాలను విరివిగా వినియోగించి కాలువల చివరి భూముల రైతులు మే 25 న నారుపోసి, జూన్ 30 తేదీకి నాట్లు పూర్తిచేసి అధికోత్పత్తికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తమ ప్రకటనలో కోరారు.

## తిరువూరులో తహసిల్ దారుకు మెమొరాండం

తిరువూరు, మే 23

కృష్ణాజిల్లా తిరువూరులో నక్సలైట్లు విడుదల రోజున యువజనసమాఖ్య పాటించింది. జిల్లాయువజనసమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంకయ్య పట్టణ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. రాఘవాచార్యులు తదితరుల నాయకత్వాన తహసిల్‌దారును కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో నక్సలైట్లందరిని బేషరతుగా విడుదల చెయ్యాలని కోరారు.

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, మచ్చలకు
బి-టెక్స్ కొనండి.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫారం S. T. U.

స్కీము నెం. 345/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన లాభసాటియైన, సక్రమమైన పద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలులో తెలియజేయబడిన ఏరియా / రూటుకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయ పడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారు చేసింది. ప్రజలకు తెలియచేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68 సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

### షెడ్యూలు I

| | |
|---|---|
| 1. సంకల్పించినస్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు | ఒంగోలు - దొనకొండ (ఆర్. ఎన్.) |

### షెడ్యూలు II

| | |
|---|---|
| 1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు) | ఒంగోలు - దొనకొండ (ఆర్. ఎన్.) (వయా) పీరుకుట్ల - పొదలకూరు, దర్శి, చందిలూరు (81 కి.మీ.) |
| 2. ఏరియా బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్ల యొక్క పేర్లు.) | |
| 3. వట్టణ సర్వీసా లేక మొఫెసిల్ సర్వీసా లేక రెండూనా. | మొఫెసిల్ సర్వీసు స్టేజి కారేజి. |
| 4. పూర్తిగా లేక పాక్షికంగా గాని లేదా యితరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య. | దిగువ తెలియపరచబడినవోటులో పేర్కొనబడిన మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్‌లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న అట్టి యితర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజికారేజి పర్మిట్లు కలిగివున్న యితర వ్యక్తులు పూర్తి మినహాయింపులో దిగువతెలియపరచబడినవన్నులు నడుపుటకు ఉద్దేశింపబడినది. |
| [ఎ] గరిష్ట సంఖ్య | 2 |
| [బి] కనిష్ట సంఖ్య | 1 |
| [సి] టైపు | పెలూన్ |
| [డి] కెపాసిటి | 39-60 సీటింగ్ కెపాసిటీ |
| 5. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా యితరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడపవలసిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య. | దిగువ తెలియపరచబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయి రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న అట్టి యితర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపరచబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది.<br>గరిష్ట సంఖ్య : 4<br>కనిష్ట సంఖ్య : 2 |
| 6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చుటానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో వుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య. | ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును. |
| 7. వాహనాలకు హౌసింగ్ నిర్వహణ మరియు మరమ్మతులకు చేయవలసిన ఏర్పాట్లు. | ప్రస్తుతమున్న మరియు ఉద్దేశింపబడిన ఎ. పి. ఎస్. ఆర్. టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తాయి. |
| 8. ప్రయాణీకుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయవలసిన ఏర్పాట్లు. | ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషనులు మరియు దారిపక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా పేదవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించబడింది. |
| 9. రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ ప్రతులను ప్రదర్శించుట సంకల్పించిన స్టాండులు మరియు హాల్టులకు చేయవలసిన ఏర్పాట్లు. | బస్ స్టేషన్‌లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాల వద్ద టైమ్ టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి. |
| 10. ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకువెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడిందా? | ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికల పార్శిళ్ళు వ్యక్తులు వెంటదాని పార్శిళ్ళు మరియు పోస్టలు మెయిల్ సంచులు అనుమతించబడతాయి. |
| 11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా. | |

(సం.) ఆర్. ప్రభాకరరావు,
హోదా : జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ)

ముషీరాబాదు,
హైదరాబాదు. 20
ది. 7-5-77.

నోట్ : స్కీము ఈ దిగువ వాటికి వర్తించదు.

1. టౌన్ సర్వీస్ రూట్సు విషయంలో ప్రస్తుతం స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు.
2. ప్రతిపాదించబడిన రూటుమీద 8 కిలోమీటర్లకు మించనటువంటి ఓవర్ లాపింగ్ కలిగిన టౌన్ సర్వీస్ రూట్ల విషయంలో ప్యూటర్ స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు.
3. ప్రతిపాదించబడిన రూటుమీద 8 కిలోమీటర్ల దూరమునకు మించనటువంటి రూటు లేక రూట్లకు సంబంధించి ప్రస్తుత స్టేజి క్యారేజి పర్మిట్లున్న వ్యక్తులు.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫారం S. T. U.

స్కీము నెం. 343/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటియైన సక్రమమైన పద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా. ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా / రూటుకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారు చేసింది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

### షెడ్యూలు I

| | |
|---|---|
| 1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు. | ఒంగోలు - మారెళ్ళ. |

### షెడ్యూలు II

| | |
|---|---|
| 1. రూటు [బయలుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు]. | ఒంగోలు - మారెళ్ళ (వయా) వెల్లంపల్లి, శివరాంపూర్, కాభ్యూర్ వెంపాడు [62 కి. మీ.] |
| 2. ఏరియా బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్ల యొక్క పేర్లు] | |
| 3 వట్టణ సర్వీసా లేక మొఫెసిల్ సర్వీసా లేక రెండూనా. | మొఫెసిల్ సర్వీస్ స్టేజి కారేజి. |
| 4. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య. | దిగువ తెలియపరచబడిన నోటులో పేర్కొనబడిన మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువతెలియపరచబడినవన్నులు నడుపుటకు ఉద్దేశింపబడినది. |
| [ఎ] గరిష్ట సంఖ్య | 2 |
| [బి] కనిష్ట సంఖ్య | 1 |
| [సి] టైపు | పెలూన్ |
| [డి] కెపాసిటి | 39-60 సీటింగ్ కెపాసిటీ |
| 5. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడపవలసిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య. | దిగువ తెలియపరచబడిన నోటులో పేర్కొనబడిన మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజికారేజి పర్మిట్లు కలిగివున్న యితర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపరచబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది.<br>గరిష్ట సంఖ్య : 20 4<br>కనిష్ట సంఖ్య : 10 2 |
| 6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చుటానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో వుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య. | ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును. |
| 7. వాహనాలకు హౌసింగ్ నిర్వహణ. మరియు మరమ్మతులకు చేయవలసిన ఏర్పాట్లు

# మాజీ విద్యుత్‌మంత్రి లంచగొండి తనం

## డి. ఎం. కె. మంత్రివర్గం చర్యలపై సర్కారియా కమిషన్‌ముందు సాక్ష్యం

ఉదకమండలం, మే 23

1972 లో తమకు అనుకూలంగా పని చేసినందుకు ప్రతిఫలంగా రికార్డులలో చూపకుండా లంచం కొంత మొత్తాన్ని చెల్లింపజేసినందుగా అప్పటి విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ ఎ. వి. రామన్ కోరడంవల్ల తను, తన భాగస్వామి పనిముట్లు చెట్టియార్ విభ్రాంతి చెందాడని మద్రాసుకు చెందిన ఇమందేవర్ ఎ. వి. మళయాళం వేడిక్కడ సర్కారియా కమిషన్ ముందు సాక్ష్యమిస్తూ తెలియచేశారు.

1972 లో 14 మెగావాట్ల శక్తిగల సమయనల్లూర్ థర్మల్ కేంద్రం అమ్మకానికి వచ్చినందుకు శ్రీ రామన్ అనిచెప్పి తర్వాతి సాక్ష్యమిస్తూ ఆయనపై విషయం తెలియచేశారు.

ఈ థర్మల్ కేంద్రాన్ని రద్దు చేయటంలో కొంత వ్యవధి వివరణలేనిదిగా మంత్రిని కోరినప్పుడు తనకు ఆక్ష రూపాయలు చెల్లింపజేసినందుగా శ్రీ రామన్ కోరడని ఆయన తెలిపారు.

తరువాత శ్రీ రామన్ 50 వేల రూపాలతో పరిష్టుకునేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశాడని కూడా ఆయన తెలిపారు.

తరువాత కొన్నాళ్ళకు సమయనల్లూర్‌ను శ్రీ రామన్‌కు అమ్మడం 30వేలు చెల్లించినట్లు ఆ డబ్బును అంగవస్త్రంలో చుట్టి కొని శ్రీ రామన్ ఎలువంటి వ్యాఖ్య చేయకుండా అర్థంతరంగా వెళ్ళిపోయాడని చెప్పాడు.

ఇటీవల మరణించిన విద్యుత్ బోర్డు చీఫ్ ఇంజనీర్‌కూడా తాను రు. 15 వేలు ముడుపు చెల్లించానని. ఈ మొత్తం 3 దపాలుగా ఆయన కిచ్చానని తెలిపారు.

మద్రాసులోని మీనాక్షి ఎంటర్‌ప్రైజెస్ సంస్థకు చెందిన శ్రీ మళయాళం ఇటువంటి కాంట్రాక్టు తమ సంస్థ మొత్తం 3 లక్షలు చెల్లించిందని, అయితే మద్రాసులోని పారామౌంట్ కంపెనీకి చెందిన శ్రీ దేవరాజన్‌కు యీ మొత్తం కమిషన్‌గా చెల్లించినట్లు లెక్కలలో చూపామని తెలిపాడు.

కమిషన్. మరమ్మత్తు భాగాల క్రింద మీనాక్షి ఎంటర్ ప్రైజెస్ తనకు 3 లక్షలు చెల్లించిందని చూపేందుకు శ్రీ దేవరాజన్ రు. 40 వేలు తీసుకొని అంగీకరించాడని చెప్పాడు.

విచారణ అనంతరం శ్రీ సర్కారియా విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టుమాసాంతానికి తన పూర్తి వివేదికను ప్రభుత్వానికి సమర్పించగలనని తెలిపారు.

7 ఆరోపణలకు సంబంధించిన కొలి వివేదికను ఆయన ఇంతకు ముందే ప్రభుత్వానికి సమర్పించారు.

## కార్మిక మంత్రికి శ్రీ శ్రీవాత్సవ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 23

మూతపడిన లేక లాకౌట్ ప్రకటించిన మిల్లులను, ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవలసిందిగా కార్మిక శాఖ మంత్రి శ్రీ రవీంద్రవర్మకు ఏ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాత్సవ విజ్ఞప్తి చేశారు.

ఆయన మంత్రికి ప్రధాన లేఖలో, జూట్, కాటన్, టెక్స్‌టైల్, కొన్ని ఇంజనీరింగ్ పరిశ్రమల విషయంలో చాలా తీవ్రంగా వుందని తెలిపారు.

## ధరల పెరుగుదలను అరికట్టేందుకు దీర్ఘకాలిక చర్యలు

### శ్రీ థారియా ప్రకటన

న్యూఢిల్లీ, మే 23

ధరల పెరుగుదలను అరికట్టేందుకు కేంద్రం దీర్ఘకాలిక చర్యలను తీసుకుంటున్నదని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ థారియా నేడు ప్రకటించారు.

ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న స్వల్ప కాలిక, మధ్యకాలిక చర్యలతో పాటుగా పై చర్యలను తీసుకుంటున్నట్లు యిక్కడ మహిళా దక్షతాకమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

అత్యవసర వస్తువుల ఉత్పత్తి పెంచు, ధరల అజమాయిషీపై ఒక కమిటీ నివేదిక మేరకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు.

1973 లోనే యీ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందని అన్నారు.

నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు ఈ నివేదికను ఎవరూ పట్టించుకోలేదని ఆయన తెలిపారు.

## జూన్ 16 నుండి ఆంధ్రపత్రిక ఉద్యోగుల నిరవధిక సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మే 23

జూన్ 16 వ తేదీ లోగా శాశ్వతిక భృతి సమస్యను యాజమాన్యం పరిష్కరించకపోతే ఆ రోజు నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆంధ్రపత్రిక ఎంప్లాయీస్ యూనియన్ (ఎ. పి. టి. యు. సి.) సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది. శాశ్వతిక భృతిని చెల్లించడానికి బదులుగా కొన్ని వార్తా పత్రికలసంస్థలయాజమాన్యం కోరుకు వెళ్ళడంవల్ల అది ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది.

శ్రీ అంతకుముందు. యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ, ఈనెల 13, 14 తేదీలలో బొంబాయిలో జరిగిన ఎ.యన్.బి.ఇ.యఫ్. సమావేశవివరాలను ఐ.యఫ్. డబ్ల్యు. జె, ఎ.యన్, ఐ.ఇ.యఫ్ సంప్రదింపుల సమావేశ వివరాలను కూలంకషంగా పేర్కొన్నారు.

ఉద్యోగులందరి సంయుక్త పోరాటానికి కోడ్వదేనిమిత్తం అనుసంధానతో నిమిత్తం లేకుండా రాష్ట్రంలోని అన్ని ట్రేడ్ యూనియన్‌లకు చెందిన నాన్ వర్కింగు జర్నలిస్టు ఉద్యోగుల సమన్వయ కమిటీ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని యూనియన్ మరొక తీర్మానంలో నిర్ణయించింది.

## 76 మంది రద్దయిన సభ్యులు తిరిగి పోటీ

మద్రాసు, మే 23

వచ్చే నెలలో మద్రాసు శాసనసభకు జరిగే ఎన్నికలలో రద్దయిన సభలోని 76 మంది సభ్యులు తిరిగి పోటీ చేస్తున్నారు.

రద్దయిన శాసనసభలో వుండి ప్రస్తుతం పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థుల సంఖ్య ఈ క్రింది విధంగా వుంది.

డి. ఎం. కె. 45, ఏ. ఐ. ఎ. డి. ఎం. కె. 3, సుపరిం గ్రా 4, అన్నా డి. ఎం. కె. 10, కాంగ్రెస్ 5, జనతా 5, ఫార్వర్డ్‌బ్లాకు ఒకటి. ఇండిపెండెంట్లు ముగ్గురు వున్నారు.

పార్లమెంటు మాజీ సభ్యులు అరుగురు కూడా ఎన్నికల పోటీ రంగంలో వున్నారు. వీరు శ్రీయుతులు కె. త్యాగరాజన్, శ్రీ ముత్తుస్వామి, టి. యస్. అళ్ళగిరి, మాయవన్ (అన్నా డి. యం. కె.) పి. కె. మొయిదీన్ పవర్ (ప్రాంతీయ పార్టీ) కె. మనోహరన్ [అన్నా డి. యం. కె.]

## గిరిజనుని హత్య

(1 వ పేజీ తరువాయి)

శ్రీ బిజ్జా సన్యయ్య పనిపోగానే మిగతా యిద్దరని పనిపెట్టి శవాన్ని పిచ్చిరెడ్డి పాలెం చావడిలో పడేశారు.

ఈ విషయం తెలిసినవెంటనే గ్రామంలో మరో కొయిరెడు శ్రీ పైదా కోగయ్య బూర్గంపాడు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుకు దరఖాస్తు పెట్టగానే ఆయన వచ్చి శవాన్ని పిచ్చిరెడ్డి పాలెపు చావడిలో నందనామారికి పోస్టుమార్టంకోసం బూర్గంపాడ్ ఆస్పత్రికి పంపాడు.

## తేనెనుంచి తప్పించుకునేందుకు భూస్వాముల యత్నం

గొప్ప ధనవంతులైన భూస్వాములు యీ కేసులోనుంచి తప్పించుకొని ఎవరో ఒక అమాయకుడిపైన మోపాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రజలు అనుమానిస్తున్నారు. ఇంతవరకు పోలీసులు పిచ్చిరెడ్డితో సహా ముగ్గురిని అరెస్టు చేసినట్లుగా తెలుస్తున్నది. కేసు విచారణకు స్థానిక పోలీసుల ప్రవర్తన చూచి ప్రజలు అనేక విధాల అనుమానిస్తున్నారు.

యీ హత్యకు సంబంధించిన వారిలో పైన తెలిసిన 5 గురితో పాటుగా 12 మంది వున్నట్లుగా సాక్ష్యాధారంవల్ల తెలిసింది పోలీసులు వారందరి పేర్లు రికార్డు చేసుకున్నారు.

చనిపోయిన శ్రీ బిజ్జాసన్యయ్య కూలి చేసుకొని జీవిస్తున్నాడు. ఇతని భార్య కూడా చనిపోయింది. ఏసంవత్సరాల వయస్సిల్లవాడు వున్నాడు.

భూస్వాములు గానిచిన యీ ఘోర కృత్యం చుట్టుపక్కల గ్రామాలలో ఎవనించే కొద్దీ ప్రజలకు తెలిసి ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది

యీ కేసుకు ఉన్నతాధికారులు విచారించి నేరస్థులందరిపైన కఠిన శిక్షలు తీసుకొని కోయ ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు, జిల్లా కలెక్టరుకు స్థానిక కోయలు అర్జీలు పంపుకున్నారు.

## బెంగాల్‌లో కాంగ్రెస్ వల్ల ప్రమాదం లేదు

### జనతా నాయకుల వెల్లడి

(ప్రత్యేక విలేకరి)

కలకత్తా, మే 23

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు వల్ల ఎటువంటి ప్రమాదం లేదని పశ్చిమ బెంగాల్ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ అశోక్‌కృష్ణదత్త, రాష్ట్రంలో పార్లమెంటరీయేతర కార్యదర్శి శ్రీ డి. ఎన్. అహరి తెలియచేశారు.

ప్రధాన శత్రువు మార్క్సిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ జ్యోతిబసు అని చెప్పారు.

ప్రజలు 1967–69 పాఠాలను ఇంకా గుర్తుంచుకున్నారనే మేము నమ్ముతాం. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వ స్థాపనకు జనతాపార్టీని గెలిపించవలసిందిగా కోరుకున్నామని వారు చెప్పారు.

జనతా పార్టీని "విశ్వాసంలేని శక్తి"గా వర్ణిస్తూ మార్క్సిస్టు పార్టీ దూషిస్తూందని శ్రీ అహరి అన్నారు.

జాతీయ స్థాయిలో జనతాపార్టీతో పాటు సంబంధాలను కలిగివుంటూ రాష్ట్రంలో వైష్మ్యాలనుపెంచుతున్నారని శ్రీ అహరి పేర్కొన్నారు. ఇది దీర్ఘకాలిక పరిణామాలకు దారి తీస్తుందని ఆయన చెప్పారు.

మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ప్రమోద్ దాస్‌గుప్తా మాట్లాడుతూ, "మా ఎన్నికల ప్రచారంలో మేము ఇప్పటికి ఉమ్మడి శత్రువైన కాంగ్రెసును ఎదుర్కొనేందుకు జనతాతో ఐక్యంగా వుంటామని చెపుతున్నాం. జనతా పార్టీతో ఐక్యతను విచ్ఛిన్నంచేసే శక్తులను మేము ఎదుర్కొంటాం. ఐక్య పోరాటానికిచ్చే ఏలుపును కొనసాగిస్తామని చెప్పారు.

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు అనే వివాదంలో రామనక్క ప్రధాన ఎన్నికల పోరాటం నడుపుతోందని శ్రీ దాస్‌గుప్తా చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ నేడిక్కడ సమావేశమైంది. శ్రీ సిద్ధార్థ శంకర్‌రే అధ్యక్షత వహించారు. శ్రీ డి. పి. భట్టాచార్య, శ్రీమతి పూర్ణిముబెర్జీ శ్రీ ప్రసూరంజన్ దాస్ మున్షీ శ్రీ మగన్ రాయ్‌లు హాజరయ్యారు.

అనంతరం శ్రీ దాస్ మున్షీ మాట్లాడుతూ మా పోరాటం మార్క్సిస్టుపార్టీకి వ్యతిరేకంగా వుంటుంది. రాష్ట్రంలో రెండు పార్టీల ఎర్పడిన ఐక్యసంఘటన ప్రభుత్వాలను గుర్తు తెచ్చుకోవలసిందిగా ప్రజలకు చెప్పుతామన్నారు.

## కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల ఎన్నికల పొత్తు

### పుదుచ్చేరిలో

పుదుచ్చేరి, మే 23

పుదుచ్చేరి ఎన్నికలలో కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల మధ్య ఎన్నికల పొత్తు కుదిరింది. ఈ ఒప్పందం క్రింద కాంగ్రెస్ 22 సీట్లకు, కమ్యూనిస్టు పార్టీ 8 సీట్లకు పోటీ చేస్తున్నాయి.

కనీస కార్యక్రమం, ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక ప్రాతిపదికపై రెండు పార్టీలుపోటీ చేస్తున్నాయి భూసంస్కరణలతద్వారా పేదల, ప్రతిపాదనలగల కేంద్ర యూనివర్సిటీ ఏర్పాటును త్వరిత పరచటం, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి రాష్ట్ర ప్రతిపత్తిని సాధించేందుకు కృషి చేస్తామని ఎన్నికల ప్రణాళికలో రెండు పార్టీలు వాగ్దానం చేశాయి.

కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీ చేస్తున్న వారిలో మాజీ మంత్రులు శ్రీ పి. షణ్ముగం; శ్రీ యం. కె. జీవరత్నం, అదయార్, పుదుచ్చేరి కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు శ్రీ యస్. దేవదాస్, యస్. జగదీశన్‌లు వున్నారు.

కమ్యూనిస్టు అభ్యర్థులలో మాజీ మంత్రి శ్రీ వి. సుబ్బయ్య వున్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులైన ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ వి. వెంకట సుబ్బారెడ్డి, శ్రీ ఎ. హెచ్. వడూర్ ఎన్నికలలో పోటీ చేయటంలేదు.

కాంగ్రెస్‌పార్టీ తరపున మహిళలు ఎవరూ పోటీ చేయటం లేదు. కమ్యూనిస్టు పార్టీ తరపున పుదుచ్చేరి మునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి పరమేశ్వరి సుబ్బయ్య పోటీ చేస్తున్నారు.

జనతాపార్టీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న 28 మందిలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ అన్సారి, ఏ. దొరైస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ కె. సుబ్రహ్మణ్య పడయాచి, శ్రీ ఎస్. అమృదిన్, కార్యదర్శి శ్రీ వి. పెద పెరుమాళ్ వున్నారు.

ఒంటరిగా పోటీ చేస్తున్న జనతాపార్టీ మాహె ప్రాంతంలోని రెండు సీట్లలో పోటీ చేయటం లేదు.

## వెనుకబడ్డ తరగతుల కాంగ్రెసు మహాసభ

హైదరాబాద్, మే 23

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వెనుకబడిన తరగతుల మహాసభ జూన్ 25 తేదీన జాడేచర్లగూడెంలో జరుగుతుంది. రాష్ట్ర ఏ.సి.సి. అధ్యక్షులు శ్రీ టి. మునయ్య అధ్యక్షత వహిస్తారు.

తెలిపారు.

విశాఖపట్నం, విశాఖపట్నంలను 'బి' నగరాలుగా అప్‌గ్రేడ్ చేయ్యమని కోరినట్లు చెప్పారు.

రాష్ట్రంలో కీలకనగరం, బొగ్గుగని, విశాఖపట్నంలో వందదాకా ఫ్యాక్టరీలు మూసివేయటంపై విచారం వెలిబుచ్చారు.

వచ్చేనెల చివరి వారంలో హెచ్. ఎం. ఎస్. రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

# తక్షణమే 48,000 టన్నుల పెట్రోలియం ఉత్పత్తుల సప్లయికి సోవియట్‌కు భారత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 23

దేశ వాయువ్య ప్రాంతంలో హైస్పీడ్ డీసెల్ ఆయిల్ కొరతను అధిగమించేందుకు పర్షియా సింధుశాఖ ప్రాంతం నుండి తక్షణమే 48 వేల టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేయవలసిందిగా భారత ప్రభుత్వం సోవియట్ యూనియన్‌కు విజ్ఞప్తి చేసింది.

భారత మానవ సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. ఆర్. దాస్‌గుప్తా నేడిక్కడ పత్రికా గోష్ఠిలో పై విషయం ప్రకటించారు.

సోవియట్ నుండి 48 వేల టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను 36 వేల టన్నుల హైస్పీడ్ డీసెల్ ఆయిల్, 12 వేల టన్నుల కిరోసిన్ దిగుమతి చేసుకోవడానికి సంబంధించి ఒక కాంట్రాక్టును కుదుర్చుకుంది వాయువ్య భారత దేశంలో హైస్పీడ్ డీసెల్ ఆయిల్‌కు డిమాండ్ పెరిగినందున వర్షియా సింధుశాఖ ప్రాంతం నుండి పెట్రోలియం ఉత్పత్తులను భారత్‌కు సమకూర్చవలసిందిగా సోవియట్ యూనియన్‌ను ప్రభుత్వం కోరింది, సోవియట్ నుండి ఈ సరఫరాలు జరిగితే తప్పకుండా జరిగే అవకాశమున్నందున ప్రభుత్వం పై విధంగా కోరిందని ఆయన చెప్పారు.

వర్షియా సింధుశాఖ దేశాల నుండి భారత్ ఇప్పటికే 85 వేల టన్నుల హైస్పీడ్ డీసెల్ ఆయిల్‌ను కొనుగోలు చేసింది. ఇది భారత రేవులకు జూన్ 2, 3 తేదీలలో చేరవచ్చు. ఇది భారత్‌కు చేరితే సమస్త కొరత పరిస్థితి నివారించబడుతుందని జూన్ మొదటి వారానికి మామూలు పరిస్థితి పునరుద్ధరించబడుతుందని ఆయన చెప్పారు.

కొయాలి నూనెశుద్ధి కర్మాగారాలలో క్రూడాయిల్‌ను శుద్ధిచేసే కార్యక్రమం గరిష్ట స్థాయిలో నిర్వహింపబడుతుందన్నారు.

పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, జమ్మూ, కాశ్మీరులలోకూడిన వాయువ్య ప్రాంతంలో హైస్పీడ్ డీసెల్ ఆయిల్‌కు మంచి డిమాండు ఏర్పడింది. గత సంవత్సరంకంటే దీని వినియోగం 12 శాతం పెరుగుతుందని అంచనా కాగా ఈ నెలలో 60 శాతం పెరిగిందని ఆయన అన్నారు.

విద్యుత్ సరఫరా విషమించడం, బొంబాయి రేవు, కొయాలి నూనె శుద్ధి కర్మాగారంలో సమ్మె వలితంగా హైస్పీడ్ డీసెల్ ఆయిల్‌కు ఈ డిమాండు ఏర్పడి వుండవచ్చునని ఆయన చెప్పారు.

ఎన్నడు లేనంతగా పరిస్థితిని సమీక్షించి వాయువ్య ప్రాంతంలో హైస్పీడ్ డీసెల్ ఆయిల్ సరఫరాను ప్రభుత్వం పెంచవలసి వుంది. సరఫరా పరిస్థితి పెట్రోలియం మంత్రిత్వశాఖ నూనె సమన్వయ కమిటీ, ఆయిల్ కంపెనీలు గమనిస్తున్నాయి. అక్కడక్కడ కొద్దిప్రాంతాలలో మినహా ప్రస్తుతం నెలకొనివున్న తీవ్ర పరిస్థితి వారం రోజులు లోపుగా నివారించబడుతుందని అన్నారు.

ఈ ప్రాంతంలో ఎక్కడా వంట గ్యాస్ కొరత లేదని తెలిపారు.

## రొడీషియాచే కోట్లాది డాలర్ల అక్రమ వ్యాపారం

వాషింగ్టన్, మే 23

రొడీషియాపై బలాన అర్థిక ఆంక్షలున్నప్పటికీ ఆ దేశం కోట్లాది డాలర్ల కొనుగోళ్ళు, అమ్మకాలు సాగించిందని అమెరికా పార్లమెంటు పరిశోధకులు వెల్లడించారు.

1974 లో రొడీషియా 60 కోట్ల డాలర్ల సరుకును ఎగుమతి చేసింది. ఇందులో సగం సరుకు దక్షిణాఫ్రికా, బోట్సువానా, స్వాజీలాండ్, నామిబియాల ద్వారా ప్రపంచ మార్కెట్‌లను చేరింది.

అమెరికా పార్లమెంటు ఇమా బృందాల సంఘం ఈ విషయం తెలిపింది ఐ. రా. వ సభ్యదేశాలు ఆంక్షలను రొడీషియా ఉల్లంఘించిన అనేక ఘటనలు ఐ. రా. వ. రికార్డులో ఉన్నాయని తెలిపింది.

1975 డిసెంబర్ నుండి 1976 డిసెంబర్ వరకూ 74 పాత ఉల్లంఘనలు, 58 కొత్త ఉల్లంఘనలను ఐ. రా. వ. ఆంక్షల కమిటి పరిశీలించింది.

ఐ. రా. వ. ఆంక్షలవల్ల ప్రపంచ మార్కెట్‌లో రొడీషియాకున్న సాంప్రదాయ మార్గాలు బంద్ అయ్యాయి. దానికి తగిన దొడ్డిదారిని పన్నవలసిరావటం మూలాన పరిశీలనలో రొడీషియా అంతర్జాతీయ వాణిజ్యాన్ని నిర్మూలించే ఆక్షం నెరవేరలేదు. ఆంక్షల ప్రభావం బొత్తిగా లేకుండా పోయింది.

## జెనీవా సభకు భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మే 23

జూన్ నెలలో జెనీవాలో జరిగే అంతర్జాతీయ కార్మిక సంస్థ 63వ సమావేశాలలో పాల్గొనేందుకువెళ్ళే భారత ప్రతినిధి వర్గానికి కార్మికశాఖ మంత్రి శ్రీ రవీంద్రవర్మ నాయకత్వం వహిస్తారు.

గుజరాత్ కార్మిక మంత్రి శ్రీ ఎన్. ఎం. త్రాక్ వుపనాయకుడుగా వ్యవహరిస్తారు. ఇందులో కార్మికులు, యజమానులు పాల్గొంటారు.

## మొరాకో ప్రకటన

రాబాట్, మే 23

జైరేలోని షాబా ప్రాంతంలో విప్లవకారులు తిరుగుబాటు అణచి వేయడానికి తాము పంపిన 1500 మంది పైనికదళం నని ముగిసిందని మొరాకో విదేశాంగమంత్రి అహ్మద్‌బరానే నిన్న జైరే పర్యటన సందర్భంగా తెలిపారు.

## ధీరేంద్ర బ్రహ్మచారి యోగాశ్రమ మేనేజిమెంట్ స్వాధీనానికినిర్ణయం

న్యూఢిల్లీ, మే 23

శ్రీ ధీరేంద్రబ్రహ్మచారి నడుపుతున్న యోగాశ్రమాల మేనేజ్‌మెంటును స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ బ్రహ్మచారికి శ్రీ సంజయ్‌గాంధీతో సన్నిహిత సంబంధం వుంది. ఈ యోగాశ్రమం క్రింద గల సంస్థలకు యిచ్చిన పలు సౌకర్యాలను శ్రీ బ్రహ్మచారి దుర్వినియోగం చేశారనే ఆరోపణ వుంది.

స్వాధీనానికి సంబంధించిన ఆర్డినెన్స్ ఒకటి రెండురోజులలో జారీచేస్తారని తెలియవచ్చింది. ఈ సమన్వయనేటి కేంద్రమంత్రివర్గం సమావేశంలో తర్చకు వచ్చినట్లు తెలియవచ్చింది.

యోగాశ్రమాలను నడుపుతున్న, యోగ విషయాల కేంద్ర పరిశోధన సంస్థను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని మంత్రి వర్గం నిర్ణయించింది. ఆశ్రమాలను సందర్శించిన తూములు, యితర అస్తులపై నిర్ణయం తరువాత తీసుకుంటారు.

## 3 మాసాల్లో దక్షిణ రైల్వేలో 135 కేసుల దర్యాప్తు

మద్రాసు, మే 23

ఈ ఏడాది మొదటి మూడు మాసాలలోపు దక్షిణరైల్వే విజిలెన్స్ విభాగం 135 కేసులను దర్యాప్తు జరిపినట్లు నేడిక్కడ రైల్వేశాఖ పత్రికా ప్రకటనలో తెలిపింది.

అంతకుముందు జరిపిన దర్యాప్తుల ఫలితంగా ఒక గెజిటెడ్ స్థాయి అధికారి, 6గురు ఉద్యోగులను లోయర్ గ్రేడుకు పంపాడు. ఇద్దరిని సర్వీసు నుండి తొలగించాడు. ఒక ఉద్యోగి వేతనం తగ్గించి వేశారు. ఒక గెజిటెడ్ అధికారి మరో 15 మంది ఉద్యోగులకు స్వల్ప శిక్షలు విధించారు.

## జనతాపార్టీతో డి.యం.కె. రహస్య ఒప్పందం

### కరుణానిధి ఖండన

మద్రాసు, మే 23

వచ్చే మాసంలో జరుగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో జనతాపార్టీతో తమ పార్టీ "రహస్య అవగాహన" కుదుర్చుకున్నదని వచ్చిన వార్తలను డి.యం.కె. అధ్యక్షులు శ్రీ యం. కరుణానిధి నేడు ఖండించారు.

జనతా, డి. యం. కె. అపవిత్ర రహస్య అవగాహన వుందని ఎ.ఐ.ఎ.డి.యం.కె. నాయకులు చేసిన విమర్శలనుఆయన దృష్టికి పత్రికలవారు తీసుకవచ్చారు. ఈ విమర్శలు చేస్తున్నవారే "రహస్య కార్యకలాపాలను సాగించడంలో నిపుణులు" అని ఆయన చెప్పారు.

అనితి తర్కలకు పాల్పడిన డి.యం.కె.ను తమిళనాడు ప్రజలు తిరస్కరించారని మాజీ కేంద్ర అర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, శ్రీమతి గాంధీ ప్రభుత్వ అనితి తర్కలను గురించి ఇప్పుడు ప్రజలంతా చెప్పుకుంటున్నారని శ్రీ కరుణానిధి అన్నారు.

## పదకొండుమంది సజీవ దహనం

కలకత్తా మే 23

వచ్చేమబెంగాల్ బంకురాజిల్లా పశ్చంపి గ్రామంలోని కొంతమంది దుండగులు ఒక ఇంటికి నిప్పు అంటించగా అందులో వున్న పనికొందు మంది సజీవ దహన మయ్యారు. ఈ సంఘటన నేటి ఉదయం జరిగింది

రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సమీర్ చౌదరి సమాచార ఏజీకరితో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన ముగ్గురిని అరెస్టు చేశామని, యింకా దర్యాప్తు జరుగుతోందని చెప్పారు.

## జూనాగఢ్‌లో ప్రధాని తమిళనాడు పర్యటన

మద్రాసు, మే 23

తమిళనాడులో జనతాపార్టీ ఎన్నికల ప్రచారానికాను శ్రీ మొరార్జీదేశాయ్ జూన్ 3, 4 తేదీలలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు. జనతాపార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంపై మేరకు నిర్ణయించింది.

శ్రీ మొరార్జీదేశాయ్ తంజావూరు, పుదుకోట్టు, శివగంగ, విరుదునగర్, నాగర్‌కోయిల్, మధురైలలో పర్యటిస్తారు.

కార్మికమంత్రి శ్రీ రవీంద్రవర్మ, విద్యామంత్రి శ్రీ ఏ. వి. చుందర్, రైల్వేమంత్రి శ్రీ మధుదండావతేలు కూడా రాష్ట్రంలో పర్యటిస్తారు. శ్రీ వర్మ కోయంబత్తూరు, తిరుపూర్, ఈరోడ్, శ్రీ చుందర్ పుదుచ్చేరి, తిండివనం, కడలూరు, చిదంబరం, మయూరంలో పర్యటిస్తారు.

## ముఖ్యమంత్రి ప్రకటనపై చిల్లర వ్యాపారుల్లో ఆందోళన

బొంబాయి, మే 23

పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా ఆందోళన జరపడం సంభవించినట్లయితే దాన్ని అణచివేసే చిల్లర వ్యాపారులకు ప్రభుత్వం ఎటువంటి పోలీసు రక్షణ కల్పించడనిముఖ్యమంత్రి ప్రకటించడంవల్ల వారిలో తీవ్ర ఆందోళన వ్యాపించినట్లు దాన్యం, కిరాణా చిల్లరవ్యాపారుల అసోసియేషన్ తెలిపింది.

ముఖ్యమంత్రి శ్రీ వసంతరావుపాటిల్‌కు అసోసియేషన్ సంపద సందేశంలో, ఉత్పత్తిదార్లు, బోకు వ్యాపారులు ధరలు పెంచినపుడు అది తప్పకుండా చిల్లర ధర అపై ఆ ప్రభావం వుంటాందని తెలిపింది.

అత్యవసర పరిస్థితి కాలంలో చిల్లర వ్యాపారులు స్వచ్ఛందంగానే తమ లాభాలను తగ్గించుకున్నారు. చట్టబద్ధమైన ధరల కంట్రోల్ లేనప్పటికి తమ వాగ్దానాలను నెరవేర్చుకోవడం జరిగిందని ఆ సందర్భంలో తెలియజేయబడింది.

## కాలుష్యాల నివారణకు ఒకేవిధమైన చట్టం

న్యూఢిల్లీ, మే 23

కాలుష్యాల నివారణకు సమగ్రమైన అమలుపరిచి ఒకేవిధమైన చట్టం చేయాలని వాతావరణ కాలుష్య నివారణపై జరిగిన సదస్సు నిన్న సిఫారసు చేసింది.

3 రోజులపాటు జరిగిన ఈ సదస్సు నిన్న యిక్కడి ముగిసింది.

దేశంలోని లా పాఠశాలల్లో వాతావరణ సూత్రాన్ని ఒక సబ్జెక్టుగా పాఠ్యాంశాల్లో చేర్చాలని సదస్సు సూచించింది.

ఈ సదస్సు వాతావరణ కాలుష్యంపైనా వాతావరణ, నీటి కాలుష్యాల నివారణకు ఒక ఉమ్మడి సంస్థానతమైన సలహాసంఘం కల్గి వుండాల్సిన అవసరతపైనా కూలంకషంగా చర్చలు జరిపింది.

## ఆగస్టునాటికి సర్కారియాకమిషన్ రిపోర్టు పూర్తి

ఉదకమండలం, మే 23

తమిళనాడు మాజీ డి.ఎం.కె. ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అయన మంత్రివర్గ సహచరులపై వచ్చిన ఆరోపణల దర్యాప్తు కొరకు జస్టిస్ శ్రీ ఆర్. ఎస్. సర్కారియా అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ ఈ సంవత్సరం ఆగస్టునాటికి తుది నివేదికను సమర్పిస్తుంది.

## లారీ ఢీ కొని ఇద్దరి మృతి

గుంటూరు, మే 23

నేటి రాత్రి సుమారు 8 గంటల సమయంలో గుంటూరువద్ద మంగళగిరిరోడ్డులోని పొగాకు కంపెనీ సమీపంలో కంపెనీలో పని చేసి తిరిగి వెళుతున్న ఇద్దరు కార్మికులపైన ఎ. పి. సి 1949 నెం. లారీ వెళ్ళగా ఒకరు అక్కడే మృతి చెందారు.

మరొక వ్యక్తి ఆసుపత్రిలో చేర్పించిన నది విషమపాలకు మృతి చెందారు.

గుంటూరు నుండి విజయవాడపైపు వెళుతున్న ఈ లారీ పొగాకు కంపెనీ సమీపంలో ముందువెళుతున్న మరో లారీ కుడివైపు నుండి ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించి ఎదురుగా వైపు కిరీటపై నవస్తున్నవైగాఒకవ్యక్తి మరో వ్యక్తిపైగా దూసుకు పోయింది.

మృతిచెందిన వారిలో ఒకరు శ్రీ తాండ్ర పాపారావు వయస్సు 50 సంవత్సరాలు. పొగాకు కంపెనీలో పనిచేస్తూ పని చేస్తున్నారు. రామిరెడ్డికోటలో నివసిస్తున్నాడు. మరోవ్యక్తి శ్రీ పెద్దబుల్లమంద అయన వయస్సు 35 సంవత్సరాలు సంగడిగుంటలో నివసిస్తున్నారు లారీ డ్రైవరు తప్పించుకు పారిపోయాడు

డి ఎస్

# రాయలసీమ కరువు పరిస్థితులపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యధోరణి

## రాయలసీమ రైతు నాయకుల విమర్శ; కేంద్రానికి బాధ్యతలేదన్న ప్రధాని ప్రకటనపై ఖండన

కడప, మే 24

రాయలసీమ ప్రాంతంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితులనుండి ప్రజలను రక్షించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిని రాయలసీమ రైతు నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

కరువు నివారణ కేంద్ర ప్రభుత్వం బాధ్యత కాదంటూ ఇటీవల ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ చేసిన ప్రకటనను ఖండిస్తూ ఇటువంటి ధోరణి అత్యంత ప్రమాదకరమైందని కూడా తమ ప్రకటనలో పేర్కొన్నారు.

సంయుక్త ప్రకటన చేసినవారిలో శ్రీయుతులు బి సదాశివన్, టి.వెంకట్రామిరెడ్డి, చదువుల రామయ్య, భానుదేవరెడ్డి లున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యవైఖరికి వ్యతిరేకంగా సమైక్య పోరాటాలు జరపాలని పిలుపునిస్తూ, యీ పోరాటాలలో అందరూ కలసి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

వారు విడుదలచేసిన సంయుక్త ప్రకటన పూర్తి పాఠం యీ క్రిందివిధంగా వున్నది.

రాయలసీమ నిత్యకరువులతో బాధపడే ప్రాంతం, ఈ ప్రాంతానికి కరువు శాశ్వత లక్షణంగా తయారయింది. పర్యవసానంగా ఆర్థిక, సాంఘిక, జీవితం కాదు మారు అవుతున్నది. ఈ దారుణ పరిస్థితుల పుంచి రాయలసీమను రక్షించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొంటున్న చర్యలు గర్హనీయం. రాయలసీమ ప్రజలపునికికే అత్యంత ప్రమాదకరం.

మే 15 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కరువునివారణ కేంద్ర ప్రభుత్వ బాధ్యతకాదని దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే చూసుకోవాలని చెప్పడం అత్యంత ప్రమాదభరితమైనది. బాధ్యతారహితమైనది కూడాను. ఈ వైఖరిని మేము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాము. ఈ ప్రకటనను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము ఖండించకపోవడము ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

ప్రధాని జేసిన పై ప్రకటనకు అనుగుణంగనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఖరి వున్నట్లు స్పష్టమవుతున్నది.

గత సంవత్సరం ఆంధ్రప్రాంతానికి తుఫానువల్ల కలిగిన నష్టాన్ని అరికొనుటకు, ముఖ్యమంత్రి కేంద్ర బృందాన్నిరప్పించవడం తప్పనిసరి చర్యలకు కొట్టి రూపాయలు కేటాయించ జేయడం వాంఛనీయమే. కాని అదే సందర్భంలో రాయలసీమలో నెలకొనివున్న తీవ్రమైన కరువు నిర్లక్ష్యం చేయబడింది. కేంద్రప్రభుత్వ సహాయాన్ని కోరడానికి తిరస్కరించడం, కడప కరువు ప్రాంతాలలోనే తుఫాను బాధితులకు వసూలుచేయడం; అక్షలాది ప్రజలు వలసలు పోతున్నా, గ్రామాలలో త్రాగునీరు లేక బాధపడుతున్నా, గడ్డిలేక పశువులు వేల సంఖ్యలో అమ్మబడుతున్నా, వీటి నివారణ బాధ్యత తనది కాదన్నట్లు రాష్ట్రప్రభుత్వం వ్యవహరించింది. ఈ వైఖరి కరువుప్రాంత ప్రజల్లో ప్రభుత్వంయెడల తీవ్రమైన అసంతృప్తిని కలిగించింది.

రాయలసీమ కరువు నివారణకు యిటు రాష్ట్రప్రభుత్వంగానీ, అటు కేంద్రప్రభుత్వం కానీ తమ బాధ్యత కాదన్నట్లుగానే వ్యవహరించుతున్న ఈ వైఖరివల్ల కరువు ప్రాంతానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుంది. ఈ ప్రమాదాన్నుంచి ఇయట పడుటకు రాయలసీమ ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాహిత అభ్యుదయవాదులు దృఢంగా ఎదుర్కొనవలసిన సమయం ఏర్పడింది. ఇందుకు తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలలో మార్పు తెచ్చుటకు సమైక్యంగా పోరాడవలసివున్నది యీ వైఖరిని ఖండించాలని. ఈ పోరాటాల్లో అందరూ కలసి ముక్తకంఠంతో ఎలుగెత్తి చాటేందుకు, పోరాటానికి అందరూ రావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## డాక్టర్ గౌడ

[1 వ పేజీ తరువాయి]

వేల మంది బ్యాంకు ఉద్యోగులకు యీ మహాసభ ప్రాతినిధ్యం వహిస్తోంది.

ఆర్థిక వ్యవస్థపై పురోగతికి బ్యాంకింగు విధానాలు. వ్యవస్థను పటిష్టవ్యవస్థీకరించాలని డాక్టర్ గౌడ పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలకు హానికరంగా కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతం కాకుండా చూడటానికి దేశాన్ని పోషణం పాదన దిశగా ప్రగతి పథంలో నడిపించడానికి కూడా యిది అవసరమని ఆయన అన్నారు.

ద్రవ్యోల్బణం అనేది గుత్త పెట్టుబడిదారులు రెండువైపులా నడుపుతూ ఆయుధం. దీనివల్ల కార్మికులకు, ఉత్పత్తిదారులకు వ్యతిరేకంగా పనియోగించడం జరుగుతోంది. పరిణామంగా వారి నిజవేతనాలు అదాయాలలో కోత పెట్టడం జరుగుతుంది. అని శ్రీ రాజబహదూర్ గౌడ్ అన్నారు.

అందువల్ల ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాటం కార్మికులు, ఉద్యోగులు చిన్నతరాయాలు, చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారులు, చిన్న, మధ్యతరగతి రైతులు గ్రామీణ కార్మికులు చేతి వృత్తుల వారి రక్షణకై జరిపే పోరాటం. ఈ పోరాటం గుత్త పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఆర్థిక వ్యవస్థపై వారి ఎట్టుకు వ్యతిరేకంగా జరిగేది అని డాక్టరు గౌడ్ అన్నారు.

14 బ్యాంకులను జాతీయంచేసిన అనంతరం కూడా మౌలిక వరవతి విధానంలో ఎలాంటి వ్యతిరేక మార్పురాలేదు. అలాంటి మార్పును గుత్త పెట్టుబడిదారులు అంగీకరించరలేరు అని ఆయన చెప్పారు.

ఈ పూర్వరంగంలో ట్రేడ్ యూనియన్ పోరాటాలు కేవలం వేతనాలు, కరువుభత్యం బోనస్, ఉద్యోగ, ట్రేడ్ యూనియన్ హక్కుల పరిరక్షణకు మాత్రమేగాక ఉత్పత్తి దారులకు, వినియోగదార్లకు గిట్టుబాటు ధరల సమస్యపొందించే ఒక సుస్థిర ధరల విధానానికై కూడా వుద్దేశించ బడినవని ఆయన చెప్పారు.

వ్రణాస్వామ్యాన్ని సుస్థిరంగా వుంచి విస్తృత పరచడానికి దానికి ఉపయుక్తమైన మార్గాన్ని ఉద్దేశించడానికి తమవంతు పాత్ర నిర్వర్తించాల్సిందిగా ఈ నాటి అత్యంత విప్లవ వర్గ వంపుతిరిగ శక్తికి ప్రాతినిధ్యం వహించే అన్ని ట్రేడ్ యూనియన్లకు ఆయన పిలుపిచ్చారు.

ఎన్నికల అనంతరం పరిస్థితిని సమీక్షిస్తూ రాజబహదూర్ గౌడ్ యిలా అన్నారు.

దేశంలో ఒకేపార్టీ పాలన గుత్తాధిపత్యం అంతమై వివిధ రాష్ట్రాలలో, కేంద్రంలో వివిధ పార్టీల సంకీర్ణ పాలనలో బహుళ పార్టీ వ్యవస్థ దశకు దేశం చేరుకున్న దశలో మనం సమావేశమవుతున్నాం.

మూతబడ్డమైన పరిశ్రమ, అభివృద్ధిమయిన వాస్తవికవాదాల ప్రాతిపదికగా నూతన స్వతంత్ర ప్రత్యామ్నాయ పద్ధతులను మనం రూపొందించుకోవాలి. వ్యక్తిగత అభిప్రాయాలు, అసహనం ఒక్కోసారి యిరుగు తృత్వం వైపు, మరోసారి అరాచక పద్ధతులవైపు దారితీయవచ్చు. పరిణామంగా దేశ రాజకీయ జీవితం కలుషితం అయి మన ప్రజల రాజకీయ భవిష్యత్తు ధ్వంసం అవుతుంది.

మద్రాసు, మే 24

వచ్చే నెలలో తమిళనాడు శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో 20 మంది మహిళలు పోటీచేస్తున్నారు. 1971 శాసనసభ ఎన్నికలలో 15 మంది మహిళా అభ్యర్థులు మాత్రమే పోటీ చేశారు.

## ఈజిప్టులో నూతన రాయబారి

న్యూఢిల్లీ, మే 23

ఈజిప్టు నూతన రాయబారి హుసం హుస్సేన్ యూసఫ్ అహ్మద్ నేడు తన నియామక పత్రాలను శాస్త్రీయ రాష్ట్రపతి వి. డి. జట్టికి సమర్పించాడు.

రాయబారికి స్వాగతం చెబుతూ రెండు దేశాల మధ్య చిరకాలంగావున్న మైత్రి సంబంధాలు మరింత పటిష్టంకావాలనే ఆశాభావం శ్రీ జట్టి వ్యక్తం చేశారు.

## సోవియట్‌తో అరబ్ దేశాల సంబంధాలు

### జోర్డాన్ వైఖరి

అమ్మాన్, మే 24

పశ్చిమాసియా సమస్య శాంతియుత పరిష్కారానికి సోవియట్ సహకారం అవసరమని అందువల్ల అరబ్ దేశాలు సోవియట్ యూనియన్‌తో సంబంధాలు పటిష్టపరచేలా చేసుకోవాలని జోర్డాన్ భావిస్తున్నదని అధికార వర్గాలు తెలిపాయి.

ఇజ్రాయిల్‌కు సంబంధించి తమస్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు గాను అరబ్ దేశాలు అమెరికా, సోవియట్‌లకు సంబంధించి తటస్థ విధానాన్ని అనుసరించాలని అధికారులన్నారు.

గత వారం ఇజ్రాయిల్ పాల్పడ్డ క్షణిక ఎన్నికల్లో మితవాదుల విజయం సాధించిన దృష్ట్యా నూతన ఉత్పత్తి చేసే అరబ్ దేశాలు కీలక పాత్ర నిర్వహించవలసి వుందన్నారు.

## జనతా ప్రభుత్వ నియంతృత్వ ధోరణులు

### ఎస్. సి. శుక్లా విమర్శ

రాయ్‌పూర్, మే 24

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలోనే జనతాపార్టీ ప్రభుత్వం నియంతృత్వ అప్రకాశవాద పద్ధతులను అనుసరిస్తోందని మధ్య పదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా నిన్న విమర్శించారు.

ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ తన స్వంత రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెసు అధికారంలోవున్న 9 రాష్ట్రశాసన సభలను రద్దు చేయడం ద్వారా రాజ్యాంగ అధికారాలను దుర్వినియోగం చేసిందని ఆయన అన్నారు.

తన పార్టీ ఎనుకకు ప్రభుత్వ యంత్రాంగాన్ని జనతా ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించాడు. ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగ పరచడం జరిగదని ప్రధాని శ్రీ మొరార్జీ హామీ యిచ్చినప్పటికీ యిటీవలి లోక్‌సభ ఎన్నికలపై కేంద్ర సమాచార ప్రచార మంత్రిత్వశాఖ చిత్రీకరించిన ఒక డాక్యుమెంటరీలో జనతాపార్టీ ఎన్నికలగుర్తు మినహా మరేమీ కనిపించ లేదన్నారు

## ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలో పేర్లనమోదుకు కనీస వయస్సు తగ్గింపుకై విజ్ఞప్తి

హైదరాబాదు మే 24

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో పేర్ల నమోదుకు కనీస వయస్సును 15 సంవత్సరాలకు తగ్గించాలని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ కోరింది.

ఎస్. ఎస్. సి. అభ్యర్థులకు వుద్యోగం పొందేందుకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో పేర్ల నమోదు చేయించుకోవడానికి ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం ప్రస్తుతం కనీస వయస్సు 18 సంవత్సరాలు.

# సరిగా వ్యవహరించకపోతే జనతాకుకూడా కాంగ్రెసుగతేతప్పదు

## హర్యానా బి. యల్. డి. నాయకుని హెచ్చరిక

చండీఘర్, మే 24

జనతాపార్టీ సక్రమంగా ప్రవర్తించకపోతే యిటీవల లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసుకు ఎట్టిన దుర్గతే జనతాకు కూడా తప్పదని హర్యానా శాసనసభలో మాజీ బి. ఎల్. డి. సభ్యుడు శ్రీ హర్ద్వారీలాల్ వేడిక్కడ హెచ్చరించాడు.

శ్రీ లాల్ ప్రస్తుతం రోహతక్ జిల్లాలోని బద్లి నియోజకవర్గం నుండి ఇండిపెండెంటుగా శాసనసభకు పోటీచేస్తున్నారు. తనతో పాటు 60 మంది అభ్యర్థుల న్యాయమైన దుఃఖస్తులను పార్టీగుర్తించలేదని అందువల్ల తాము ఇండిపెండెంట్లుగా పోటీచేస్తున్నామని ఆయన చెప్పారు. "తిరుగుబాటుబార్లపైన మేము జనతా పార్టీకి గుణపాఠం నేర్పాలని కృతనిశ్చయంతో వున్నాం." అని ఆయన ప్రకటించారు. అయితే పార్టీ తాను చేసిన తప్పులను సవరణకు బహిరంగంగా క్షమాపణలు చెప్పుకుంటే మా నిర్ణయాన్ని పునః పరిశీలిస్తామని ఆయన చెప్పారు.

## క్రియాశీల రాజకీయాల్లో ప్రవేశం

### విజయరాజే సింధియా వివరణ

ఉజ్జయిని, మే 24

క్రియాశీల రాజకీయాలకు దూరమవ్వడం విషయానికి సంబంధించి కళ్యాణదాన విధానాన్ని అతి త్వరలోనే తాను నిర్ణయిస్తానని గ్వాలియర్ మాజీ రాజమాత శ్రీమతి విజయరాజె సింధియా నూతన ప్రాయంగా తెలిపారు.

భవిష్యత్ పథకాలపై సమాచార విలేకరి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

తాను జైలులో తగినంత విశ్రాంతి తీసుకున్నానని ఆమె తెలిపారు.

# ప్రణాళికా సంఘం రద్దు యోచన లేదు; అధికార ప్రకటన

న్యూఢిల్లీ, మే 24

ప్రణాళికా సంఘాన్ని రద్దుచేయడంగాని, లేక నౌకా రవాణా మంత్రిత్వశాఖను రద్దు చేసే ఎటువంటి ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించడంలేదని నిన్న యిక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

ఈ మేరకు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు 'పూర్తిగా ఊహాజనితమైనవి, నిరాధారమైనవ'ని ప్రధాన మంత్రి సచివాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటన విషయం పాఠకులకు విదితమే.

# మరో పాక్ పట్టణానికి సైన్యాల తరలింపు

## స్థానిక తెగల తిరుగుబాటు అణచివేతకు

కరాచీ, మే 24

పాకిస్తాన్ దక్షిణాదినవున్న సంగార్ పట్టణంలో హరీ తెగ ప్రజల తిరుగుబాటును అణిచివేసేందుకు సైన్యాలను పంపించడం జరిగిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

పాకిస్తాన్ అధ్యక్షుడు పిపి పాగారో ఆదివారం హరీ తెగ ప్రజలు గత ఎనిమిది రోజులుగా సంగార్ పట్టణంలో పోలీసులు, భద్రతాదళాలతో పోరాడుతున్నారు. భద్రతా దళాలతోపాటు కనీసం 30 మంది యీ పోరాటంలో చనిపోయారు.

ప్రతిపక్ష సంఘటన శాంతాత్మక అధ్యక్షుడు పిర్ పాగారో, సర్దార్ ఖయ్యూంఖాన్‌లు ప్రతిపక్ష సంఘటన అధ్యక్షులు ముస్లీ మహ్మద్‌తో సిహార్ జైలులో సమాలోచనలు జరిపినట్లు పాకిస్తాన్ రేడియో తెలిపింది.

21 నెలల నిర్బంధం అనంతరం ఇటీవలనే విడుదలైన ఖయ్యూంఖాన్ సమాలోచనల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముస్లీ మహ్మద్‌కు ఒక నివేదికను సమర్పించానన్నారు.

ఈ నివేదిక వివరాలను రేడియో తెలియచేయలేదు. అయితే మూడు గంటలపాటు మిన్న ఈ సంప్రదింపులు జరిగాయని రేడియో తెలిపింది. నిర్బంధంలోవున్న ఇతర నాయకులను కూడా సర్దార్ ఖయ్యూంఖాన్ కలుసుకుంటున్నారు.

### పాగారో డిమాండ్

రాజకీయ బైదీలందరిని విడుదల చేసి, మార్షల్‌లాను ఉపసంహరించాలని పాగారో నిన్న ఇస్లామాబాద్‌లో డిమాండ్ చేశారు.

ఈ డిమాండ్‌లను ఆమోదించడంద్వారా మాత్రమే ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య సంప్రదింపుల వాతావరణం ఏర్పడగలదని ఆయనన్నారు.

### ప్రతిపక్ష నాయకుల సమాలోచనలు

పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకులు పిర్ పాగారో, సర్దార్ ఖయ్యూంఖాన్‌లు ప్రతిపక్ష సంఘటన అధ్యక్షులు ముస్లీ మహ్మద్‌తో సిహార్ జైలులో సమాలోచనలు జరిపినట్లు పాకిస్తాన్ రేడియో తెలిపింది.

## కృష్ణా డెల్టాలో జూన్‌లో నాట్లకై 276 వేల ఎకరాలకు నీరు

### -చీఫ్ ఇంజనీర్ శ్రీ ముర్రే ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 24

కృష్ణాడెల్టాలో పల్లపు భూములు, కాల్వ చివరి భూములలో జూన్‌లోనే నాట్లుపూర్తి చేయటానికి జూన్ ఒకటవ తేదీ నుండి నీరు విడుదలచేస్తున్నట్లు మేజర్ ఇరిగేషన్, జనరల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. ఎం. ముర్రే నేడు ప్రకటించారు.

కృష్ణా తూర్పు డెల్టాలో (కృష్ణాజిల్లా) 1,24 870 ఎకరాలకు, పశ్చిమగోదావరి జిల్లాలో 3,107 ఎకరాలకు, కృష్ణాసెంటర్ డెల్టా (కృష్ణాజిల్లా)లో 43 849 ఎకరాలకు, కృష్ణా పశ్చిమ డెల్టాలో (గుంటూరుజిల్లా) 88,163 ఎకరాలకు, ప్రకాశం జిల్లాలో 16,035 ఎకరాలకు జూన్‌లో నాట్లకై నీరు విడుదల చేస్తున్నారు.

కృష్ణాడెల్టా ఆధునీకరణ పథకం క్రింద పిటి సంపరాను క్రమబద్ధం చేయటానికి పల్లపుప్రాంతాలలో, కాల్వ చివర భూములలో జూన్ మాసాంతంలోగా నాట్లు పూర్తి చేయటానికి యీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయనతెలిపారు. ఇతర ప్రాంతాలలోజూన్‌లో నారుమళ్ళు పోసుకొనటానికి మాత్రమే పీటిని వినియోగించవలసి వుంటుందని పేర్కొన్నారు. ఏ ఏ ప్రాంతాలలో నాట్లు వేసుకొనవచ్చో గ్రామాలవారీగా, కాల్వల వారీగా జిల్లాకలెక్టర్ల ద్వారా ముందుగా తెలియజేస్తారన్నారు.

కాల్వ చివరి భూముల వారు, పల్లపు ప్రాంతాల వారు నారుమళ్ళు సిద్ధం చేసుకోవాలని కోరారు. కాల్వలు, పిల్లదాపులు, చెరువులు. చెరువుల నీటిని ఉపయోగించి నారుమళ్ళు పోసుకొనాలని కోరారు. కాల్వ అవతలకు అడ్డకట్టలు వేయకుండా కాల్వల నుండి నీరు తీసుకోవద్దని కోరారు.

## నక్సలైట్ల విడుదల కోరుతూ మెమొరాండం

### ఒంగోలులో

ఒంగోలు, మే 23

నక్సలైట్ల పేరుతో పోలీసు దుర్జనుల్లో మృతిచెందిన వారందరికి సంతాపం సమగ్రమైన విచారణ జరిపించాలని, అనేక సంవత్సరాలుగా నిర్బంధంలో వున్న నక్సలైట్లను వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ ప్రకాశంజిల్లా యువజన విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు కలెక్టర్ పి.ఎ.కి నేడాక మెమొరాండం సమర్పించారు.

## ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌కు రెండవ తరగతి ఎ. సి. స్లీపర్లు

హైదరాబాద్, మే 24

దక్షిణ మధ్య రైల్వే మొట్టమొదటి సారిగా రెండవతరగతి ఎయిర్ కండిషన్ స్లీపర్లను ప్రవేశ పెడుతోంది. నికిం దాబాద్, న్యూఢిల్లీల మధ్య నడిచేఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సర్వీసును ప్రవేశ పెట్టనున్నట్లు దక్షిణమధ్య రైల్వే నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపింది.

48 ఎయిర్ కండిషన్ టూటైర్ స్లీపర్ బెర్త్‌లు వుండే ఈ సర్వీసును నికింద్రాబాద్‌లో జూన్ 1 వ తేదీన ప్రారంభిస్తారు

## శ్రీలంక రిపబ్లిక్ 5 వ వార్షికోత్సవం

కొలంబో, మే 23 సిరిమావో బండారునాయకే అన్నారు.

శ్రీలంకను ఏ దేశమూ ఇప్పుడు రాజ శ్రీ లంక రిపబ్లిక్ స్థానన 5 వ రోజుగా దేశదేశాలలోని ప్రతి రాష్ట్రోత్సవ సందర్భంగా ప్రజల నుద్దేశించి అంగుళం ప్రజాదేవసని ప్రధాని శ్రీమతి రేడియోలో ఆమె ప్రసంగించారు.


## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫారం S·T·U.

స్కీము నెం. 344/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటియైన నక్రమమైన పద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా/రూటులకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారు చేసినది ప్రజలకు తెలియ జేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68 సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

### షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీములకు సంబంధించిన ఏరియా లేక రూటు. — కావలి - కొండపి

### షెడ్యూలు II

1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు చెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు). — కావలి-కొండపి (వయా) కింగరాయకొండ, టంగుటూరు, కప్పెంపల్లి (80 కి.మీ.)
2. ఏరియా బయలుదేరు కేంద్రాలు మరియు చెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్ల యొక్క పేర్లు).
3. పట్టణ సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా లేక రెండూనా. — మొఫిసిల్ సర్వీస్ స్టేజి కారేజి.
4. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా యితర్లా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య. — దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొన బడిన మినహా ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి సర్వీట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులలో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజికారేజి సర్వీట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువతెలియబర్చబడినవస్తులు నడుపుటకు ఉద్దేశించ బడినది.

[ఎ] గరిష్ట సంఖ్య — 2
[బి] కనిష్ట సంఖ్య — 1
[సి] టైపు — నెబూన్
[డి] కెపాసిటి — 39-60 సీటింగ్ కెపాసిటీ

5. పూర్తిగాలేదా పాక్షికంగా గాని లేదా ఇతర్లా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడుపదలచిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య. — దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొన బడినది మినహా ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి సర్వీట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులలో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజి కారేజి సర్వీట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించ బడినది.

గరిష్ట సంఖ్య : 4
కనిష్ట సంఖ్య : 2

6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చటానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ సంకల్పించ బడిన వాహనాల సంఖ్య. — ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మత్తులకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రస్తుతమున్న మరియు ఉద్దేశించబడిన ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తాయి.
8. ప్రయాణీకుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు. — ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారి వసతిగృహాలు నిర్మించాలనిసంకల్పించ బడినది. దీనికి అదనంగా వేసవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించ బడినది.
9. రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్థానాలు మరియు హోటళ్లకు చేయదలచిన ఏర్పాట్లు. — బస్ స్టేషన్‌లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలవద్ద టైమ్ టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి.
10. ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించ బడిందా? — ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికల పార్శిళ్ళు వ్యక్తులు వెంటనాని పార్శిళ్ళు మరియు పోస్టలు మెయిల్ సంచులు అనుమతించ బడతాయి.

రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా.

—

(సం.) ఆర్. ప్రభాకరరావు,
జోనల్ జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ)

ముషీరాబాదు.
హైదరాబాదు, 20.
తే. 7-5-77.

నోటు : స్కీము ఈ దిగువ వాటికి వర్తించదు.

1. ప్రతిపాదించిన రూటులో 8 కిలోమీటర్ల దూరమునకు మించనటువంటి రూటు లేదా రూట్లకు సంబంధించి ప్రస్తుత స్టేజి క్యారేజి సర్వీట్లున్నవారు.



## దక్షిణ మధ్య రైల్వే

### టెండరు నోటీసు

నెం. DS/W/BZ/A 16/77

ఈ క్రింది పనులకువిడిగా పిలువేసిన పట్టికి టెండర్లు 22-6-77 న 15 00 గంటల వరకు కోరబడుచున్నవి.

| టెండరు నెంబరు | పని పేరు | ధరావతు విలువ | ఎర్నెస్టుమనీ డిపాజిట్ |
|---|---|---|---|
| | 40 ఎం. ఎం. గేజిగట్టి మరియు మన్నికగల స్టోన్ బల్లాస్ట్ సప్లయి చేయుట | | |
| 72/77 | బయ్యారం సేషన్ యార్డువద్ద దానినే బిటి/డిపార్టుమెంటల్ వ్యాగన్స్ లోకి లోడ్ చేయుట. [2.00 Cum] | రు. 1,20,000/- | రు. 3.000/- |
| 73/77 | యలమంచిలి స్టేషన్ యార్డువద్ద దానినే బిటి/డిపార్టుమెంటల్ వ్యాగన్లలో లోడ్ చేయుట [2000 Cum] | 1,20 000/- | 3,000/- |
| 74/77 | రావికంపాడుస్టేషన్ యార్డువద్ద దానినే బిటి/డిపార్టుమెంటల్ వ్యాగన్లలో లోడ్ చేయుట [3000 Cum] | 2 00 000/- | 5,000/- |
| 75/77 | మేడపాడు స్టేషన్ యార్డువద్ద దానినే బిటి/డిపార్టుమెంటల్ వ్యాగన్లలో లోడ్ చేయుట [2000 Cum] | 1.20 000/- | 3,000/- |
| 76/77 | విజయవోలు స్టేషన్ యార్డువద్ద దానినే బిటి/డిపార్టుమెంటల్ వ్యాగన్లలో లోడ్ చేయుట [3000 Cum] | 1,80 000/- | 4 500/- |
| 77/77 | విజయవాడ యార్డులో సి. ఆర్. ప్యాసింజరు రిసీవింగ్ లైన్స్ ట్రాక్ వెంట [600 Cum] | 3,50 000/- | 8,750/ |
| 78/77 | గూడూరు - విజయవాడ వెస్టన్ దాన్ లైన్ అప్పికట్ల మరియు మాచవరం స్టేషన్స్ మధ్య ప్రైవేట్ ఎట్టు పనిలో ఎత్తు వర్క్ ఇన్ బాంక్ [4000 Cum] (7 అయిటములు మాత్రమే) | 60,000/- | 1,500/- |

పై ఏడు విడివిడి టెండర్లు నిర్ణీత ఫారములో వున్న టెండరు ఫారముల కొరకు స్వయంగా తీసుకొనెట్లయితే చెల్ ఒకటికి రు 10/- పోనుద్వారా కావలసినట్లయితే రు. 15/- లు చెల్లించి సాదు రశీదును దాఖలుచేసి డివిజనల్ సూపరింటెండెంట్, (వర్క్స్), దక్షిణమధ్య రైల్వే, విజయవాడ వారి నుండి పొంద వచ్చును. ఈ మొత్తమును డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణమధ్య రైల్వే, విజయవాడ లేదా దక్షిణమధ్యరైల్వేలోని ఎస్టేషనుమాష్టరుకైనా జమకట్టి ఆ రశీదును పై కార్యాలయంలో జమకట్టి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదు తిరిగి యివ్వబడదు. టెండరు ఫారములు మార్చుకొనరాదు.

| | |
|---|---|
| టెండరు ఫారములు డారీచేయుటకు ఆఖరు తేది డి సి/ఎ/ డి ఆర్ ఎ కు ఇ. యం. డిపాజిట్ | 20-6-77 |
| చెల్లించుటకు ఆ

# గుంటూరుజిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ కార్యాలయం ఏర్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మే 24

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో యీ నెల 21 వ తేదిసాయంత్రం జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. శివరావు ప్రారంభించారు.

ఈ సందర్భమున స్టేడియంలో జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ కుప్పురావు అధ్యక్షత వహించు తూ క్రీడలకు సంబంధించిన అన్ని వివరములను ఈ కార్యాలయంలో సిద్ధంగావుంచాలని, క్రీడల సమాచార కేంద్రంగాను, క్రీడల ప్రదర్శన శాలగాను; కార్యాలయాన్ని రూపొందించాలని శ్రీ శివరావు సూచించారు.

సర్వశ్రీ యమ్, శ్రీ హరిరావు, పి. యమ్. సింగపేశ్వరరావు, జైశాత్, యస్. యస్. పి. జి. కృష్ణమూర్తి మున్న గు వారు స్పోర్ట్సు కౌన్సిల్ కార్యాలయం ప్రాముఖ్యతను వివరించారు.

ప్రముఖవాలీబాల్ క్రీడాకారులు శ్రీ బుచ్చి రామయ్యను స్పోర్ట్సు కౌన్సిల్ ఈ సందర్భమున సన్మానించింది. అట్లే యువ క్రీడాకారులు పాంబతివరావు, శివన్నారాయణలను కూడ సన్మానించారు.

సభా ప్రారంభంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఐ వసంతకుమార్ ముఖ్య అతిథులను వేదికపై కి ఆహ్వానించారు.

# సిక్కిం ప్రభుత్వానికి ప్రమాదం లేదు

## పత్రికా విలేకరుల బృందం అభిప్రాయం

గంగటక్, మే 24

ప్రస్తుతానికి సిక్కిం ముఖ్యమంత్రి కాజిలెండుప్‌దోర్జి నాయకత్వానికి ఎలాంటి ప్రమాదం లేదని యిటీవల రాష్ట్రంలో పర్యటించిన ఒక పత్రికా విలేకరులబృందం అభిప్రాయపడింది.

దోర్జి నాయకత్వానికి ప్రమాదం లేదనడానికి ఆయన కాంగ్రెస్‌నుండి వైదొలగి జనతాపార్టీలో చేరడంతోపాటు 32 మంది సభ్యుల శాసనసభలో 27 మంది తోడ్పాటు కూడా వుండడమే కారణం.

పార్టీపై దోర్జి ఆధిపత్యం,పట్టు సడలిపోకుండేందని ఆయన రాజకీయ వ్యతిరేకులు వాదించినప్పటికీ సిక్కిం ప్రజల ముందు యిది ఒక సమస్య కాబోదని పత్రికా విలేకరుల బృందం అభిప్రాయ పడింది.

1975 మే 16 న భారత్‌లో విలీనమయిన సందర్భంగా రోగ్యాల్ పదవిని రద్దు చేయడంద్వారా 350 సంవత్సరాల నామ్యుడర్ వ్యవస్థనుండి విముక్తి పడడం సిక్కింప్రజల్లో ఒక ప్రముఖపుట్టుమని, ఈ సంవత్సరం మే.రన జనతా పార్టీలో విలీనం కావాలన్న సిక్కిం కాంగ్రెస్ నిర్ణయం మరో ప్రముఖ సంఘటన అని బృందం అభిప్రాయ పడింది.

సిక్కింలో అధికార పార్టీతోసహా మూడు రాజకీయ గ్రూపులు అఖిలభారత జనతాపార్టీకి శాఖలుగా మార్పుచెందేందుకు కొరుతున్నాయి ఈ గ్రూపులలో ఒకటి సిక్కిం ప్రజాస్వామ్య కాంగ్రెస్. ఈ సంవత్సరం ఫిబ్రవరి 11 న నెలకొల్పబడిన ఈ యూనిట్‌కు శ్రీ ఎస్. కె. రాయ్, ఎస్.బి. కదవాడాలు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు.

రెండవది సిక్కిం జనతాపార్టీ ఎస్. బి. బండారి. బన్స్ బహదూర్‌ఖన్నెట్‌లు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగావున్న ఈ పార్టీని ఈ సంవత్సరం మార్చి 22 న నెలకొల్పారు.

కాజీ లెండుప్‌దోర్జి ప్రభుత్వం అవినీతి, ఇంధుపీతి, ఆశ్రిత పక్షపాతాన్ని ప్రోత్సహిస్తోందని సిక్కిం జనతాపార్టీ నాయకుడు భండారి చెప్పారు.

సిక్కింకు రక్షిత రాష్ట్ర ప్రతిపత్తి తిరిగి పునరుద్ధరించాలని "సిక్కింను శ్రీ దోర్జి బలకక్కు అమ్మి వేశాడని" ఈ గ్రూపు నాయకుడు ఒకరు కోపంతో చెప్పారు.

# కాలుష్యం విషకౌగిలిలో పురావస్తు కళా సంపద

ఎథెన్స్, మే 23

గ్రీస్‌లోని అపురూపమయిన పురావస్తు సంపదగల పైలాస్ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా మార్చబోతున్నారు.

ఇలా మార్పుదాన్ని దేశంలోనూ, ప్రపంచమంతటా ఎలుగుపు విరవస్తున్నారు.

పైలాస్ జలసంధికి గ్రీక్ పురాణగాథలో ప్రముఖ స్థానం వుంది. ఒడిస్సీ (హోమర్)లో దీని ప్రస్తావన ఉంది: ఇథికాదీవి రాజైన తన తండ్రి ఒడిసస్ కోసం వెదుకుతూ టెలిమ్‌కస్ ఈ జలాల్లోనే పయనిస్తాడు.

దరిద్రమండి ఉదాహరణలు చెప్పాలంటే గ్రీకు స్వాతంత్ర్య పోరాటంలో 1827 లో ముంచివేసిన నౌకలు ఈ జలసంధి గర్భాన ఉంటాయి.

ఈ ప్రాంతంలో షిప్‌యార్డు నిర్మాణానికై ప్రభుత్వానికి ఒక ప్రైవేట్ కంపెనికి జరిగిన కాంట్రాక్టు సత్ఫలమైనదే నని 1974 లో కోర్టు తీర్పిచ్చింది. 15 కోట్ల డాలర్ల వ్యయంతో ఈ షిప్‌యార్డు నిర్మిస్తారు. మొత్తం 60 కోట్ల డాలర్లతో ఇక్కడ ఇంకా సిమెంటు, ఉక్కు కర్మాగారాలు నిర్మించాలన్న పథకం ఉంది. దీనివల్ల కోట్లాది డాలర్ల విదేశీ పెట్టుబడి దేశంలోకి దొమ్మిడీ స్తుంది.

పైలాస్ పారిశ్రామికీకరణ వల్ల అక్కడ వాతావరణ కాలుష్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెపుతోంది. కానీ రాజధాని ఎథెన్స్ ప్రపంచంలోకల్లా విషతీవ్రమైన కాలుష్యం గల నగరాలలో ఒకటిగా ఉంది.

ప్రైవేట్ కంపెనితో ప్రభుత్వ కాంట్రాక్టును సాంస్కృతిక, శాస్త్రీయ మంత్రిత్వశాఖ పురాతత్వమండలి 1975 ఆగస్టులో తిరస్కరించింది. దీనితో పురాతత్వ ప్రాంతాల భవితవ్యం నిర్ణయించే హక్కు అమండలికి లేకుండా పార్లమెంటు చట్టం చేసింది. పలితంగా ఆ అధికారం మంత్రిత్వ శాఖకు లభించింది.

ఈ తర్వాత విరవసగా పురాతత్వ మండలిలోని 18 మంది పురాతత్వ శాస్త్రజ్ఞులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లలో 14 మంది రాజీనామా చేశారు.

పారిశ్రామికీకరణవల్ల పైలోస్ లో ప్రస్తుతం వ్యవసాయం, చేపలు పట్టడంపై జీవిస్తున్న 3 వేలమంది జనరాశు నిరుద్యోగ సమస్యతీరుతుందని ప్రైవేట్ కంపెనీ వద్దని దాన్ని వాదిస్తున్నారు. ఆ ప్రాంతంలో వ్యవసాయం, టూరిజం అభివృద్ధిచేస్తే ప్రజలు మరింత ఆరోగ్యకరమైన జీవితం గడవగలరని పురాతత్వ సంపద రక్షకసంఘాల వారు వాదిస్తున్నారు.

నూనె శుద్ధి కర్మాగారాలు, షిప్‌యార్డులు, ప్యాక్టరీలు విడుదలచేసే విష వాయువులవల్ల కెన్సర్, పక్షవాతం వ్యాధులకు వస్తున్నాయని వాతావరణ రక్షకులు హెచ్చరిస్తున్నారు.

# కొచ్చిన్ తిరుమల అలయానికి బంగారు పల్లకి

కొచ్చిన్, మే 22

కొచ్చిన్ తిరుమల దేవస్థానానికి శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులు 11 కిలోల బంగారంతో విలువైన వజ్రాలు పొదిగిన ఎల్లకిని రెవు అందజేయనున్నారు దీని ఖరీదు మరుగురు 20 లక్షలు వుంటుంది.

కిష్టమూర్తి ఎత్తాలాలాల చిత్రాలు కూడ దీనిపై చెక్కబడి వున్నాయి

ఈ పల్లకి దాదాపు వరకు నగల రూపంలో స్వర్ణంతోనే విరాళాలు యిచ్చారు

పల్లకి పని సంవత్సరం కితం కర్నాటకకు చెందిన 37 సంవత్సరాల శ్రీ అడకుల గోపాలకృష్ణ అధ్వర్యంలో ప్రారంభించబడింది. తయారు చేసేందుకు రు. 50 వేలు పని ఖర్చులు అయ్యాయి.

# సహకార సంఘాల తగ్గింపుపై విజ్ఞప్తులు

విజయవాడ, మే 22

గ్రామీణ సహకార పరపతి సంఘాల సంఖ్యను తగ్గించడంలో అవలంబిస్తున్న మార్గదర్శక సూత్రాలను కొంత సవరణ చేయాలని నేడు యిక్కడ జరిగిన సమావేశంలో ఎలుపు విజ్ఞప్తి చేశారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ జి. కుమారస్వామిరెడ్డి నేడిక్కడ యీ విజ్ఞప్తులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. యస్. రావు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

సంఘాల సంఖ్య తగ్గించే కార్యక్రమాన్ని ఆగస్టు వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ గ్రామం వుండాలని, అయిదు వేల ఎకరాలు వుండాలన్న నిబంధనలపై పట్టుపట్టకుండా రెండు లక్షల వ్యాపారం చేసే సంఘాలను లాభసాటిగా పరిగణించాలని కోరారు కోరారు. పొలాలు తీసుకు, వడ్డీ వద్దనిని బట్టి ఆ ప్రాంతపు సంఘాలను వరిశీలించే కార్యక్రమాన్ని చూడాలని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ మాగంటి అంకినీడు, శాసన సభ్యులు శ్రీమతి వాసిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ, శ్రీ కరారి సత్యనారాయణ, శ్రీ కె. జి. రామనాథం, శ్రీ వసంత నాగేశ్వరరావు, శ్రీ అక్కినేని భాస్కరరావు, శ్రీ పాలడుగు వెంకటరావు, శ్రీ సుంటా కృష్ణమూర్తి ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

మీరు ఇలాంటి వారిని కలుసుకున్నారా?



మీకు అల్లురామలింగయ్య నవ్వితే రమాప్రభ కూడా నవ్వుతుంది చూడండి!

రవిశంకర్ ఇచ్చిన

మా బంగారక్క

నిర్మాత: వైసుపిల్లచౌదరి

VEEKAY నవయుగ








* తెలుగు సాహిత్యాన్ని సంపద్వంతం చేసిన మక్సిమ్‌గోర్కీ రచనలు
* బాల బాలికలకోసం రంగు రంగుల పుస్తకాల హరివిల్లు

## ఉత్తమ సోవియట్ బాలసాహిత్యం

పుస్తక ప్రపంచంలో విహరించండి!
సాహితీ లోకాన్ని సందర్శించండి!!

మక్సిమ్ గోర్కీ రచనలు

| | |
|---|---|
| అమ్మ | 5.00 |
| నా బాల్యం | 5.50 |
| నా బాల్యసేన | 5.20 |
| నా విశ్వ విద్యాలయాలు | 1.70 |

పిల్లలకు ప్రత్యేకం

| | |
|---|---|
| చంద్రుని కూతురూ—సూర్యుని కొడుకు | 1.00 |
| కుక్క-దొరా—పిల్లి-దొరా—పిల్లి కొడుకూ | 1.00 |
| మంచిసడత—రెండు పిల్లి కూనలు | 1.00 |
| నీళ్ళకు పోయిన ఎలుక | 0.60 |
| పిల్ల చేపలు | 0.80 |
| పుంజుబాబు | 0.75 |
| పాటలుపాడే తోడేలు | 1.00 |
| సింహం—చిన్నకుక్క | 0.70 |
| సర్కస్ | 0.65 |
| తెల్ల జింక | 0.90 |
| వర్షంలో నక్షత్రాలు | 2.00 |
| ఏనుగు | 1.00 |
| యెర్రగుడ్డ | 1.20 |
| ఏదిమంచి—ఏదిచెడు | 1.00 |
| ఏడురంగుల పువ్వు | 1.20 |
| యూసికీ—ఏడుగురు మిత్రులు | 1.50 |

విజ్ఞాన గ్రంథాలు

| | |
|---|---|
| నిత్యజీవితంలో భౌతికశాస్త్రం 1 వ భాగం | 5.00 |
| " " 2 " | 6.00 |

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
వందంబిల్డింగ్స్ : : విజయవాడ-520004

విశాలాంధ్ర బుక్‌హౌస్
విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్టణం, అనంతపురం, తిరుపతి, వరంగల్లు.


# రేడియో

గురువారం . మే 26
శక 1899 . . జ్యేష్ఠ 5

## హైదరాబాద్—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం; 6.55 ఆదిలాబాద్ జిల్లా సమాచార లేఖ. 7.15 లలిత సంగీతం: 7.30 చిత్రసీమ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రసీమ: 12 05 కె. కాంత గానం; 12 20 హిందీ పాఠం; 1.00 చిత్రసీమ; 2.10 సంగీత సుధ; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 సంగీత సుధ - వెంబై వైద్యనాథ భాగవతార్ . గానం: 7.45 ఈనాటి విషయం 8 00 మనీవర్స్-నాటిక; 8.30 పదాలు: 8 45 జానపద గేయాలు; 9.30 పల్లియుబా . జాతీయ నాటకం, బెంగాలీ మూలం తరశ్శంద్ర చటర్జీ; 10.30 ప్రసార సమాప్తి.

## విజయవాడ

ప్రసారము 1

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచార లేఖ; 7.15 లలిత సంగీతం; 7.30 సంగీత శిక్షణ (జూనియర్లకు); 7.45 చిత్రతరంగిణి; 8.30 పోతులూరి ఆదికేశయ్య - నాదస్వరం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రతరంగిణి; 12 40 కార్మికుల కార్యక్రమం; 1.10 చిత్రసీమ; 2.10 చిత్ర తరంగిణి; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 లలిత సంగీతం; 5.45 పద్య పఠనం; 6.30 చిత్ర తరంగిణి; 7.45 హైదరాబాద్ వార్త; 8.00 మనీవర్స్-నాటిక 8.15 యువవాణి; 9.30 పల్లియుబా . జాతీయ నాటకం; 10.30 ప్రసారసమాప్తి.

# మార్కెట్ దరలు

విజయవాడ, మే 24

విజయవాడ అసిస్టంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 23—5—77 నాటి టోకు ధరలు (క్వింటాల్‌నకు సంచి బస్తాలు, వస్త్రాలు మినహా)

ధాన్యం

| | మసూరి | అక్కుబియ్య |
|---|---|---|
| విజయవాడ | 102.00 | 88 00 |

బియ్యం

| | | |
|---|---|---|
| విజయవాడ | 184.00 | 155.00 |

అపరాలు

| | కందులు | మినుములు |
|---|---|---|
| విజయవాడ | 230.00 | 270 00 |
| రాజమండ్రి | 210 00 | 280 80 |
| గుంటూరు | 250.00 | 290 00 |

| | పెసలు | శనగలు |
|---|---|---|
| విజయవాడ | 212.00 | 160.00 |
| రాజమండ్రి | 220 00 | — |
| గుంటూరు | 200.00 | 155.00 |

వేరుశెనగ

| | పప్పు | నూనె |
|---|---|---|
| విజయవాడ | — | 910 00 |
| నంద్యాల | 405 00 | 865.00 |

బెల్లం

| | 1 వ రకం | 2 వ రకం |
|---|---|---|
| అనకాపల్లి | — | — |
| కాడేపల్లిగూడెం | 189.00 | 174 00 |

చింతపండు

| | 1 వ రకం | 2 వ రకం |
|---|---|---|
| విజయవాడ | 400.00 | 300.00 |

కొబ్బరికాయలు

| | (1000) కొత్తవి | పాతవి |
|---|---|---|
| విజయవాడ | 620 00 | 800.00 |
| పాతకొల్లు | — | — |

బంగారం—వెండి

| | 10 గ్రాములకు |
|---|---|
| బంగారం స్టాండర్డ్ | 608.00 |
| వెండి ప్యూరిటీ (కిలో) | 1255.00 |

# మాజీ సైనికోద్యోగులకు పునరావాసం

న్యూఢిల్లీ, మే 23

పదవీవిరమణ చేసిన సైనికోద్యోగులకు పునరావాసం కల్పించే నిమిత్తం నూతన కార్యక్రమం ప్రతిమదశలో ఈ ఏడాది దాదాపు 2 వేల మందికి ఎంపిక చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగ కల్పనకు శిక్షణా సౌకర్యాలు కలుగజేస్తారు.

ఉద్యోగాల కల్పనకు ఉద్దేశించిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఇటీవల త్రివిధ దళాల ప్రధాన కార్యాలయాలు, రక్షణ మంత్రిత్వ శాఖతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొనే దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు ఆమోదించాయి.

దీనిని ప్రాయోగికంగా ప్రవేశపెట్టడం జరగుతున్నట్లు పునరావాస శాఖ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ జి.పి.సింగ్ సమాచారాన్ని తెలిపారు.

ఈ కార్యక్రమం జయప్రదమయినట్లయితే సంవత్సరానికి 6 వేల మందికి శిక్షణ యివ్వాలని తలపెట్టినట్లు ఆయన అన్నారు.

1976 లో పదవీ విరమణ చేసిన సైనికోద్యోగులు 60 వేలు కాగా యీ ఏడాది వారు 1 లక్షకు చేరుతారని, 1978 లో వారు 1 15లక్షలకు చేరుకుంటారని భావించబడుతోంది.

ఈకార్యక్రమం లక్షణాలను పేర్కొంటూ పదవీ విరమణ చేసిన సైనికోద్యోగులకు ప్రభుత్వరంగ సంస్థలలో ఆసక్తి ప్రాతిపదికపై నిర్ణయించుకున్న దానిలో సాంకేతిక శిక్షణ యివ్వడం జరుగుతుందని, శిక్షణ పూర్తికాగానే వారిని అందులో చేర్చుకుంటారని శ్రీ సింగ్ తెలిపారు.

# వర్క్ ఛార్జిడ్ రద్దుకై వినతి

హైదరాబాద్, మే 24

మొన్న యిక్కడ జరిగిన హైకోర్టు (అర్బన్ అండ్ బి) ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశం వర్క్ ఛార్జిడ్ పద్ధతిని రద్దు చేయాలని తీర్మానం చేసింది.

పేస్కేళ్ళలో 5 శాతం పెంపును కూడా కార్యవర్గం డిమాండ్ చేసింది.

# కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలి

## డాక్టర్ రమణి ఉద్బోధ

గుంటూరు, మే 24

కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను వైద్య వుద్యోగులందరూ చురుకుగా కొనసాగించాలని గుంటూరులో జరిగిన మెడికల్ ఆఫీసర్ల పునశ్చరణ తరగతులను ప్రారంభించుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ ఏ. వి. రమణి ఉద్బోధించారు.

కుటుంబ సంక్షేమ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగించుటకు శిశువులకు ట్రిపుల్ అనటాక్సిన్, పోలియో వాక్సిన్, బి. సి. జి. వాక్సిన్ టీకాలువేసి శిశువులను అంటు వ్యాధులకు గురికాకుండా సంరక్షించాలని డాక్టర్ రమణి సూచించారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించుటలో ఈ పునశ్చరణ తరగతులలో సాధించిన విజ్ఞానం వెన్నతనం వివియోగించాలని డాక్టర్ రమణి అన్నారు.

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. లక్ష్మణరావు ప్రసంగించుతూ రోగులకు సమర్థవంతంగా వైద్యం చేయుటకు డాక్టర్లు వైద్యశాస్త్రంలో వస్తున్ననూతన మార్పులు, విధానాలను అలవరచు చేసుకొనుట అవసరమన్నారు.

వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. యతిరాజులు ప్రసంగించుతూ 3 అంచెల ఆరోగ్య సంరక్షణ విధానం రూపొందాలని అందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రధాన పాత్ర నిర్వహించాలని సూచించారు.

సభా ప్రారంభంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ధర్మమూర్తి శిక్షణాశిబిరం నిర్వహించే వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీ బి. రమణారెడ్డి వందన సమర్పణ కావించారు. (వి.వి.)

ప్రేక్షకులను ఆకర్షిస్తున్న చిత్రం ఏది?



ఏ చిత్రం ఎక్కువ ప్రచారంలో ఉంది?


ఉత్తమ కథాబలంగల చిత్రం ఏది?

హృద్యమైన సన్నివేశాలు గల చిత్రం ఏది?

ఎక్కువమందిచర్చిస్తున్న చిత్రం ఏది?

అందరికీ నచ్చిన చిత్రం ఏది?


పత్రికలు మెచ్చిన చిత్రం ఏది?

ఏ చిత్రానికి ప్రజాదరణ పెరుగుతోంది?

అన్ని ప్రశ్నలకు సమాధానం...

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ ఆటమగలు చూడండి!

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: ఎ.వి.సుబ్బారావు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తాతినేని రామారావు

NVKR నవయుగ







విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No 1118/57.